RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్

ప్రజల గొంతుక - నిజం కోసం.. ఆఫ్ ప్రజలు

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | ఆదివారం, మే 10, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 31 | పేజీలు: 8 | వెల : రూ.1



భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పనివేళలపై మంత్రి పొంగులేటి ఆదేశం

# విజయీభవ!

## నేడే సీఎంగా విజయం ప్రమాణం.. మేజిక్ ఫిగర్ దాటి అధికార పీఠానికి విజయ్

### 5 పార్టీల మద్దతుతో టీవీకేకు గవర్నర్ గ్రీన్‌సిగ్నల్

ఐదు రోజుల ఉత్కంఠకు తెర..

చెన్నై నెహ్రూ స్టేడియంలో ఘన కార్యక్రమం

కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే, ఐయూఎంఎల్ మద్దతుతో ప్రభుత్వ ఏర్పాటుకు మార్గం సుగమం



**తమిళనాడు రాజకీయాల్లో భారీ మలుపు చోటుచేసుకుంది. సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ఎట్టకేలకు ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానం అందుకున్నారు. ఐదు రోజులుగా కొనసాగుతున్న రాజకీయ ఉత్కంఠ, సంఖ్యాబలం చుట్టూ సాగిన చర్చలు, గవర్నర్ వద్ద జరిగిన పలు విడతల సంప్రదింపులకు ముగింపు పలుకుతూ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ శనివారం అధికారికంగా విజయ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. ఈ మేరకు తమిళనాడు లోక్‌భవన్ అధికారిక ప్రకటన విడుదల చేసింది.**

చెన్నై: ఆదివారం ఉదయం 10 గంటలకు చెన్నై జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో విజయ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 234 సభ్యులున్న తమిళనాడు అసెంబ్లీలో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన మేజిక్ ఫిగర్ 118. ఎన్నికల్లో టీవీకే 107 స్థానాలు గెలుచుకుని అతిపెద్ద పార్టీగా అవతరించినప్పటికీ పూర్తి మెజార్టీకి కొద్దిస్థానాల దూరంలో నిలిచింది. దీంతో మొదట్లో గవర్నర్ ప్రభుత్వం ఏర్పాటుకు నిరాకరించారు. పూర్తి మద్దతు జాబితాతో రావాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో విజయ్ వరుసగా రాజకీయ పార్టీలతో చర్చలు జరిపారు. తొలి దశలో కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. అనంతరం సీపీఎం, సీపీఐ పార్టీలు కూడా టీవీకేకు మద్దతుగా నిలిచాయి. శనివారం కీలక పరిణామంగా విదుథలై చిరుతైగల్ కట్చి (వీసీకే), ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయూఎంఎల్) కూడా తమ మద్దతు ప్రకటించడంతో టీవీకే బలం 120కి చేరింది. దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన సంఖ్యాబలం విజయ్ చేతికి వచ్చింది. ఈ పరిణామాల అనంతరం విజయ్ మద్దతు పత్రాలతో గవర్నర్‌ను కలవడానికి బయల్దేరగా తొలుత అపాయింట్‌మెంట్ ఆలస్యమైంది. దీంతో రాజకీయ వర్గాల్లో మరోసారి అనిశ్చితి నెలకొంది. అయితే సాయంత్రం గవర్నర్ కార్యాలయం నుంచి పిలుపు రావడంతో విజయ్ కాంగ్రెస్, వామపక్షాలు, వీసీకే నేతలతో కలిసి లోక్‌భవన్‌కు వెళ్లారు. అక్కడ దాదాపు గంటపాటు సమావేశం జరిగింది. ఎమ్మెల్యేల మద్దతు జాబితాను పరిశీలించిన గవర్నర్ చివరకు విజయ్ మెజార్టీని అంగీకరించి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. మే 13లోపు అసెంబ్లీలో బలనిరూపణ చేయాలని కూడా సూచించారు. గవర్నర్ ఆహ్వానం వెలువడగానే తమిళనాడు వ్యాప్తంగా టీవీకే శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి. చెన్నైతో పాటు మధురై, కోయంబత్తూరు, తిరుచ్చి తదితర నగరాల్లో కార్యకర్తలు బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. విజయ్ అభిమానులు భారీగా ర్యాలీలు నిర్వహించారు. తొలి ఎన్నికల్లోనే అధికారానికి చేరువైన తమ నాయకుడు ఇప్పుడు సీఎం కాబోతుండటంతో టీవీకే శ్రేణులు ఉత్సాహంలో మునిగిపోయాయి. రాజకీయంగా అత్యంత కీలక మలుపు వీసీకే అధినేత తిరుమావళవన్ వైఖరిలో వచ్చిన మార్పే అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రారంభంలో డీఎంకే కూటమి వైఖరిని గమనించిన వీసీకే చివరికి

(మిగతా 2వ పేజీలో)



# నేడు హైదరాబాద్‌లో మోదీ షో

పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ

రూ.9,400 కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం

హెచ్ఐసీసీ నుంచి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

జహీరాబాద్ ఇండస్ట్రియల్ జోన్,

కాకతీయ టెక్స్‌టైల్ పార్క్‌కు ప్రాధాన్యం

భారీ జనసమీకరణపై బీజేపీ ఫోకస్.. నేతల ముమ్మర ఏర్పాట్లు

హైదరాబాద్: ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం తెలంగాణ పర్యటనకు రానున్నారు. మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రెండేళ్లకు తొలిసారి రాష్ట్రానికి వస్తుండటంతో ఈ పర్యటనకు రాజకీయ, పరిపాలనా పరంగా ప్రత్యేక ప్రాధాన్యం ఏర్పడింది. హైదరాబాద్‌లో జరిగే అధికారిక కార్యక్రమాలతో పాటు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సభ ద్వారా రాష్ట్రంలో పార్టీ బలాన్ని చాటాలని కమలనాథులు భావిస్తున్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన రూ.9,400 కోట్లకు పైగా విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు కొత్త పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. మధ్యాహ్నం బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్న మోదీ తొలుత గచ్చిబౌలిలోని హెచ్ఐసీసీకి వెళ్లనున్నారు. అక్కడి నుంచి వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను వర్చువల్‌గా ప్రారంభించడంతో పాటు మరికొన్నింటికి శ్రీకారం చుట్టనున్నారు. ఈ పర్యటనలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నది వరంగల్‌లో అభివృద్ధి చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్. పీఎం మిత్ర పథకం కింద రూ.1,700 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసిన ఈ పార్క్‌ను ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. దేశంలో పూర్తిస్థాయిలో కార్యకలాపాలు ప్రారంభిస్తున్న తొలి పీఎం మిత్ర పార్క్‌గా ఇది

(మిగతా 2వ పేజీలో)

# బెంగాల్ సీఎంగా సువేందు ప్రమాణం

కోల్‌కతాలో అట్టహాసంగా కొత్త ప్రభుత్వ ఆవిర్భావం

మోదీ సమక్షంలో తొలి బీజేపీ సీఎంగా సువేందు ప్రమాణం

ఓటర్లకు సాష్టాంగ నమస్కారం చేసిన ప్రధాని


కాషాయ తరంగంతో మార్మోగిన బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్



కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లో రాజకీయ చరిత్రకు కొత్త అధ్యాయం ఆరంభమైంది. ఎన్నో ఏళ్లుగా కమ్యూనిస్టులు, తృణమూల్ కాంగ్రెస్ ఆధిపత్యం కొనసాగిన బెంగాల్‌లో తొలిసారిగా భారతీయ జనతా పార్టీ అధికార పీఠాన్ని అధిరోహించింది. రాష్ట్ర రాజకీయాల్లో కీలక నాయకుడిగా ఎదిగిన సువేందు అధికారి శనివారం ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి చరిత్ర సృష్టించారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ ఆర్.ఎన్.రవి ఆయనతో

(మిగతా 2వ పేజీలో)

## తెలంగాణ రవాణా శాఖ కీలక నిర్ణయం.. 17 లైసెన్స్ సేవలు ఇక ఆన్‌లైన్‌లోనే!



ఆర్టీవో కార్యాలయాలకు వెళ్లకుండానే లైసెన్స్ సేవలు

ఆధార్‌తో ఇంటి నుంచే లైసెన్స్ పనులు పూర్తి చేసుకునే అవకాశం

లైసెన్స్ రెన్యూవల్, డూప్లికేట్ వంటి కీలక సేవలు ఆన్‌లైన్‌లోనే

త్వరలో 'నెక్స్‌జెన్ ఎం-పరివాహన్' యాప్‌లోనూ ఈ సేవలు

## తెలంగాణలో పర్యటన.. ప్రధాని మోదీకి కవిత బహిరంగ లేఖ



తెలంగాణ ప్రయోజనాల కోసం 4 అంశాలను పరిగణలోకి తీసుకోవాలని విజ్ఞప్తి

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వాలని విజ్ఞప్తి

ఓబీసీ ఉపకోటాతో మహిళా రిజర్వేషన్ బిల్లు తిరిగి ప్రవేశపెట్టాలన్న కవిత

# ట్రాఫిక్‌కు చెక్.. భవిష్యత్‌కు బ్లూప్రింట్

హైదరాబాద్‌ను 'జామ్ ఫ్రీ' నగరంగా తీర్చిదిద్దే దిశగా సర్కార్ దూకుడు

అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లు, ఉపరితల రహదారులతో రవాణా వ్యవస్థ

'క్యూర్-ప్యూర్-రేర్' మోడల్‌తో తెలంగాణ అభివృద్ధికి రేవంత్ విజన్



హైదరాబాద్, మే 10: వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్‌ను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ట్రాఫిక్ సమస్యలేని మహానగరంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పెరుగుతున్న నగరీకరణ, వాహనాల సంఖ్య దృష్ట్యా ముందస్తు ప్రణాళికలతో సమగ్ర రవాణా వ్యవస్థను రూపొందిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. నగర ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లు, ఉపరితల రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేస్తున్నామని తెలిపారు. శనివారం సచివాలయంలో

(మిగతా 2వ పేజీలో)



## 'బేటీ బచావో' కేవలం నినాదానికే పరిమితమా? : మోదీకి కేటీఆర్ ప్రశ్న

బండి సంజయ్ కుమారుడిపై ఆరోపణలు వచ్చాయన్న కేటీఆర్

బండి సంజయ్‌పై ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్న

రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి బాధితురాలిని పరామర్శిస్తారా అని నిలదీత

వాయిస్ ఆఫ్ ప్రజలు

ఆదివారం, మే 10, 2026

# నేడు హైదరాబాద్‌లో మోదీ షో



నిలవనుంది. ఫామ్ టు ఫైబర్, ఫ్యాక్టరీ నుంచి ఫ్యాషన్, ఫారెన్ మార్కెట్ల వరకు అనుసంధానించే కేంద్ర ప్రభుత్వ 'ఫైవ్--ఎఫ్ విజన్'లో భాగంగా దీనిని అభివృద్ధి చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ వద్ద ప్రతిపాదిత పారిశ్రామిక ప్రాంతానికి కూడా మోదీ శంకుస్థాపన చేయనున్నారు. రూ.2,350 కోట్ల వ్యయంతో హైదరాబాద్--నాగపూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా 3,245 ఎకరాల్లో దీన్ని అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా భారీ పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు వస్తాయని కేంద్రం అంచనా వేస్తోంది. హైదరాబాద్-పనాజీ ఎకనమిక్ కారిడార్‌లో భాగంగా గుడెబెల్లూర్ నుంచి మహబూబ్‌నగర్ వరకు చేపట్టనున్న ఎన్‌హెచ్-167 ఫోర్‌లేనింగ్ పనులకు కూడా ప్రధాని శ్రీకారం చుట్టనున్నారు. రూ.3,175 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ రహదారి పనుల ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది. రైల్వే మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా రూ.1,535 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను కూడా ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. కాజీపేట--విజయవాడ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులో కీలక సెక్షన్లు అందుబాటులోకి రానున్నాయి. కాజీపేట రైల్ అండర్ రైల్ బైపాస్‌ను కూడా ప్రారంభించనున్నారు. దీని ద్వారా రైళ్ల రాకపోకలు మరింత వేగవంతం కానున్నాయి. హైదరాబాద్ శివార్ల మల్కాపూర్‌లో రూ.600 కోట్లతో నిర్మించిన ఇండియన్ ఆయిల్ టెర్మినల్‌ను కూడా ప్రధాని జాతికి అంకితం చేయనున్నారు. అదే విధంగా హైటెక్ సిటీ సమీపంలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన 1,500 పడకల సింధు కేన్సర్ హాస్పిటల్‌ను ప్రారంభించనున్నారు. అధికారిక కార్యక్రమాల అనంతరం సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే బీజేపీ బహిరంగ సభలో ప్రధాని పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ ప్రదర్శన, మహిళా రిజర్వేషన్లు, జాతీయ రాజకీయ పరిణామాలు, తెలంగాణ రాజకీయాలపై మోదీ ఏమి మాట్లాడతారన్న ఆసక్తి నెలకొంది.

సభను విజయవంతం చేసేందుకు బీజేపీ రాష్ట్ర నాయకత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, ఇతర కీలక నేతలు పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లను పర్యవేక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తలు, ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించేందుకు ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నారు. అంచనాలకు మించి జనసందోహం చూపించి తెలంగాణలో పార్టీ బలాన్ని చాటాలనే లక్ష్యంతో బీజేపీ శ్రేణులు కసరత్తు చేస్తున్నాయి.

# బెంగాల్ సీఎంగా సువేందు ప్రమాణం

ప్రమాణం చేయించారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీయే పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, జాతీయ స్థాయి బీజేపీ నేతలు, సినీ ప్రముఖులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు ఈ వేడుకకు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారంతోనే రాష్ట్ర రాజకీయాల్లో మార్పు సందేశాన్ని బీజేపీ బలంగా వినిపించింది. సువేందు అధికారి తర్వాత సీనియర్ నేత దిలీప్ ఘోష్, అగ్నిమిత్ర పాల్, అశోక్ కీర్తనీయ, క్షుదిరామ్ టుడు, నితీశ్ ప్రామాణిక్ మంత్రులుగా ప్రమాణం చేశారు. సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తూ బ్రాహ్మణ, ఓబీసీ, గిరిజన, మథువా, రాజ్‌వంశీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించింది. ఉత్తర, దక్షిణ బెంగాల్ ప్రాంతాలకు సమాన ప్రాధాన్యం ఇచ్చేలా తొలి మంత్రివర్గ రూపకల్పన జరిగిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. మిగిలిన మంత్రుల ప్రమాణ స్వీకారం సోమవారం రాజ్‌భవన్‌లో జరిగే అవకాశముంది. ప్రమాణ స్వీకారం అనంతరం ప్రధాని మోదీ భావోద్వేగానికి లోనయ్యారు. బీజేపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించిన బెంగాల్ ప్రజలకు కృతజ్ఞతగా వేదికపై మోకాళ్లపై వంగి సాష్టాంగ నమస్కారం చేశారు. దీంతో సభా ప్రాంగణం మొత్తం 'జై శ్రీరామ్', 'భారత్ మాతాకీ జై' నినాదాలతో మార్మోగిపోయింది. తర్వాత సువేందు అధికారిని ఆలింగనం చేసుకుని అభినందించిన మోదీ, "ఇది బెంగాల్ ప్రజల విజయం" అని వ్యాఖ్యానించారు. నందిగ్రామ్‌లో గెలుపుతో పాటు భవానీపూర్‌లో మమతా బెనర్జీని ఓడించడం రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చిందని బీజేపీ నేతలు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో తొలిసారి అధికారంలోకి వచ్చిన సందర్భాన్ని చిరస్మరణీయంగా మార్చేందుకు బీజేపీ భారీ ఏర్పాట్లు చేసింది. బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్ చుట్టూ భారీ ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు చేసి మోదీ, సువేందు ప్రసంగాలు, ఎన్నికల ప్రచార దృశ్యాలను ప్రదర్శించారు. వేదిక చుట్టూ కాషాయ జెండాలతో అలంకరణలు చేశారు. వేలాది మంది కార్యకర్తలు ప్రత్యేక బస్సులు, రైళ్ల ద్వారా కోల్‌కతాకు తరలివచ్చారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి మహిళలు, యువత, సాధువులు, వృద్ధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. "ఈరోజు కోసం ఎన్నాళ్ల నుంచో ఎదురుచూశాం. ఇక బెంగాల్‌లో మార్పు మొదలైంది. రాజకీయ హింసకు ముగింపు పలకాలి" అని 80 ఏళ్ల భగవతీదేవి ఆనందం వ్యక్తంచేశారు. "హిందుత్వ భావజాలానికి బెంగాల్ ప్రజలు మద్దతు ఇవ్వడం చారిత్రాత్మకం" అని నవద్వీప్‌కు చెందిన ఓ సాధువు పేర్కొన్నారు. విదేశాల నుంచి కూడా పలువురు బెంగాలీలు ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి వచ్చినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రమాణ స్వీకార వేదిక వద్ద బెంగాలీ సంప్రదాయ వంటకాల స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా ఎన్నికల ప్రచార సమయంలో మోదీ ప్రస్తావించిన 'ఝాల్‌మురీ' కోసం ప్రజలు బారులు తీశారు. దాదాపు 20కి పైగా స్టాళ్లలో మరమరాలు, మసాలా, పచ్చిమిర్చి మిశ్రమంతో తయారు చేసిన ఝాల్‌మురీని విక్రయించారు. "ఇంత రద్దీ ఎప్పుడూ చూడలేదు. ఉదయం నుంచే అన్నీ అమ్ముడయ్యాయి" అని స్టాల్ నిర్వాహకులు తెలిపారు. బెంగాలీ సినీ, సాంస్కృతిక రంగ ప్రముఖులు కూడా వేడుకలో పాల్గొన్నారు. నటులు ప్రసేన్‌జీత్ ఛటర్జీ, జీషు సేన్‌గుప్తా, నటి పాయల్ సర్కార్, కళాకారులు మమతా శంకర్, పండిత్ అజయ్ చక్రవర్తి తదితరులు కార్యక్రమానికి హాజరై కొత్త ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. సువేందు అధికారి కుటుంబసభ్యులు కూడా భావోద్వేగానికి లోనయ్యారు. తూర్పు మేదినీపూర్‌లోని తమ నివాసంలో ఆయన తల్లి గాయత్రి మాట్లాడుతూ, "ప్రజలే మా కుమారుడిని ఈ స్థాయికి తీసుకొచ్చారు. రాష్ట్రంలో శాంతి, న్యాయం నెలకొనాలి" అని అన్నారు.

## భూముల ధరల సవరణ, రిజిస్ట్రేషన్ కార్యాలయాల పనివేళలపై మంత్రి పొంగులేటి ఆదేశం

**భారీగా హెచ్చతగ్గులున్న ధరలను క్రమబద్ధీకరించాలని సూచన**

**పని వేళలను సవరించాలన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో**
**ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచన**



తెలంగాణలో భూముల ధరలను సవరించాలని నిర్ణయించినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. అలాగే పనివేళలు సవరించాలని కూడా నిర్ణయించారు. రిజిస్ట్రేషన్లకు డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధిక రద్దీ ఉన్న చంపాపేట, సరూర్ నగర్, వనస్థలిపురం, గండిపేట్, మహేశ్వరం, షాద్ నగర్, రంగారెడ్డి రూరల్, ఎల్బీనగర్, శేరిలింగంపల్లి, సంగారెడ్డి, ఘట్‌కేసర్, నల్గొండ, పటాన్‌చెరు, కుత్బుల్లాపూర్, ఫరూఖ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉదయం తొమ్మిదిన్నర గంటల నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకు పని వేళలను 12వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు చెప్పారు. ఈ 15 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవసరమైతే మరింత సమయాన్ని పెంచుతామని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర ప్రాంతాల్లో కూడా రిజిస్ట్రేషన్ల రద్దీ పెరిగిన సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాలను గుర్తించి, అవసరానికి అనుగుణంగా అదనపు సమయాన్ని పెంచాలని సూచించారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ జరిగే తహసీల్దార్ కార్యాలయాలను సమన్వయం చేసుకోవాలని మంత్రి అన్నారు.

## విజయీభవ!

రాష్ట్రంలో రాజకీయ అస్థిరత రాకూడదనే ఉద్దేశంతో విజయ్‌కు మద్దతు ప్రకటించింది. అయితే తాము డీఎంకే కూటమిలోనే కొనసాగుతామని, టీవీకే ప్రభుత్వానికి బయట నుంచి మద్దతు ఇస్తామని స్పష్టం చేసింది. ఇదే సమయంలో ఐయూఎంఎల్ కూడా తమ ఇద్దరు ఎమ్మెల్యేలు విజయ్‌కు మద్దతిస్తారని ప్రకటించింది. దీంతో టీవీకే కీలక సంఖ్యాబలాన్ని దాటగలిగింది. ఇక ప్రభుత్వ ఏర్పాటులో కాంగ్రెస్ కూడా కీలక పాత్ర పోషించింది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యే అవకాశముందని సమాచారం. తమిళనాడు కాంగ్రెస్ నేతలు ఇప్పటికే విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. వామపక్షాలు కూడా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే తమ మద్దతు అని ప్రకటించాయి. ఇదిలా ఉండగా తొలి కేబినెట్‌పై ఇప్పటికే తమిళ రాజకీయాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. విజయ్ హోంశాఖ, పరిపాలన శాఖలను తన వద్దే ఉంచుకునే అవకాశముందని సమాచారం. పార్టీ కీలక నేతలకు ప్రజాపనులు, మున్సిపల్, విద్యుత్, విద్య, క్రీడలు, మైనారిటీ సంక్షేమం వంటి శాఖలు కేటాయించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్‌కు కూడా ఒక మంత్రి పదవి దక్కవచ్చని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మరోవైపు అన్నాడీఎంకే, డీఎంకే శిబిరాల్లో మాత్రం పరిస్థితులపై తీవ్ర చర్చ సాగుతోంది. టీవీకేకు మద్దతు పెరగకుండా అడ్డుకునే ప్రయత్నాలు విఫలమయ్యాయని విశ్లేషకులు భావిస్తున్నారు. గవర్నర్ వైఖరిపై మొదట విమర్శలు వచ్చినప్పటికీ చివరకు మెజార్టీ నిరూపణ అనంతరం రాజ్యాంగబద్ధంగా వ్యవహరించారని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. సినీ రంగంలో అపారమైన ప్రజాదరణ సంపాదించిన విజయ్ ఇప్పుడు రాజకీయాల్లోనూ అత్యంత వేగంగా ఎదిగిన నాయకుడిగా నిలిచారు. తొలి ఎన్నికల్లోనే అధికార పీఠాన్ని అధిరోహించబోతుండటం తమిళనాడు రాజకీయ చరిత్రలో అరుదైన ఘట్టంగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఆదివారం జరిగే ప్రమాణస్వీకారం తర్వాత విజయ్ అసలు రాజకీయ పరీక్ష అసెంబ్లీలో బలనిరూపణతో ప్రారంభం కానుంది.

## తెలంగాణలో పర్యటన.. ప్రధానికి కవిత బహిరంగ లేఖ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు (మే 10) తెలంగాణలో పర్యటించనున్నారు. సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభలో పాల్గొంటారు. మోదీ పర్యటన నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్రం, ప్రజల ప్రయోజనాలు, దేశంలో సామాజిక న్యాయ సాధనకు సంబంధించిన నాలుగు కీలక అంశాలను తక్షణమే పరిగణలోకి తీసుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజలకు, భారతదేశంలో విస్తృత సామాజిక న్యాయ సాధనకు అత్యంత కీలకమైన నాలుగు విషయాలను ఒక బాధ్యత కలిగిన పౌరురాలిగా మీ దృష్టికి తీసుకువస్తున్నానని ఆ లేఖలో పేర్కొన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల నీటి పారుదల పథకానికి జాతీయహోదా కల్పించాలని కోరారు. 2027 జనాభా లెక్కలలో ప్రత్యేక ఓబీసీ కాలమ్‌ను చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఓబీసీ ఉప కోటాతో మహిళా రిజర్వేషన్ బిల్లును తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు. తెలంగాణలో వెనుకబడిన తరగతుల బిల్లులకు రాష్ట్రపతి ఆమోద ప్రక్రియను వేగవంతం చేయాలని ఆ లేఖలో కోరారు. జలభద్రత, డేటా ఆధారిత న్యాయం, లింగ సమానత్వం, రాజ్యాంగ రక్షణలు అనే నాలుగు మూలస్తంభాలను పరిష్కరించడం మన దేశ సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేయడంలో ఎంతగానో దోహదపడుతుందని విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. తాను సూచించిన అభ్యర్థనలపై సానుకూలంగా పరిశీలిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## 'బేటీ బచావో' కేవలం నినాదానికే పరిమితమా? : మోదీకి కేటీఆర్ ప్రశ్న

హైదరాబాద్, మే 10: బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెబుతున్న 'బేటీ బచావో' కేవలం నినాదానికే పరిమితమా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మైనర్ బాలికకు వేధింపుల ఆరోపణల నేపథ్యంలో, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని ప్రధానిని ప్రశ్నించారు. కేంద్రమంత్రి తనయుడు కాబట్టి ఆయనకు మినహాయింపు ఉంటుందా అని నిలదీశారు. కుమారుడిపై వచ్చిన ఆరోపణలకు గాను, బండి సంజయ్‌ను మంత్రి వర్గం నుంచి ఎప్పుడు బర్తరఫ్ చేస్తారని ప్రశ్నించారు. ఇదే అంశంపై ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా విమర్శలు గుప్పించారు. తెలంగాణలో మీ పార్టీ 'జంగిల్ రాజ్' ఎలా నడుపుతుందో చూడాలని రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు. ఒక మైనర్ బాలిక పూర్తి ఆధారాలతో వస్తే, పోలీసు శాఖ వేగంగా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఇతర పోక్సో నేరస్తుల మాదిరిగానే బండి సంజయ్ కుమారుడిపై ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. ఈ అంశంలో తిరిగి మైనర్ బాలికపై కేసు పెట్టడమేమిటని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి బాధితురాలికి, ఆమె కుటుంబానికి అండగా నిలబడతారా అని ప్రశ్నించారు. బీజేపీకి తెలంగాణ కాంగ్రెస్ ఒక ఫ్రాంచైజీలా పనిచేస్తున్నట్లు కనిపిస్తోందని విమర్శించారు. మైనర్ బాలిక విషయంలో కాంగ్రెస్, బీజేపీలు ఒక అపవిత్రమైన, అసహ్యకరమైన ఒప్పందానికి వచ్చాయా అని ధ్వజమెత్తారు. పదిహేడేళ్ల బాధితురాలు, ఆమె కుటుంబం ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయించుకోవడానికి మూడు నెలలకు పైగా ఎందుకు పోరాడాల్సి వస్తోందని ప్రశ్నించారు. మైనర్ బాలిక రెండుసార్లు ఆత్మహత్యాయత్నం చేసిందని అన్నారు. న్యాయం కోసం మూడు నెలలుగా తిరుగుతున్నప్పటికీ వారిని పట్టించుకోలేదని విమర్శించారు. ఆడబిడ్డల రక్షణ కోసం ప్రభుత్వంతో కూడా ఎంతవరకైనా పోరాడుతామని హెచ్చరించారు.

# ట్రాఫిక్‌కు చెక్.. భవిష్యత్‌కు బ్లూప్రింట్



నిర్వహించిన గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం ఈ వివరాలు వెల్లడించారు. కమిటీ ఛైర్మన్ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇతర సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్‌రంజన్, కేంద్ర--రాష్ట్ర ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌ను ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం బహుస్థాయి వ్యూహంతో ముందుకు సాగుతోందని సీఎం స్పష్టం చేశారు. కీలక కూడళ్లలో ట్రాఫిక్ ఒత్తిడిని తగ్గించేందుకు మూడు విధానాల్లో రవాణా మార్గాల అభివృద్ధి చేపడుతున్నామని చెప్పారు. నగరంలో వాహనాల పార్కింగ్ సమస్యను తగ్గించేందుకు మల్టీ లెవెల్ పార్కింగ్ వ్యవస్థలను కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. తెలంగాణ సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం 'క్యూర్--ప్యూర్--రేర్' నమూనాను అమలు చేస్తోందని సీఎం వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని ప్రాంతాన్ని 'కోర్ అర్బన్ రీజియన్'గా గుర్తించి సేవారంగం, పట్టణ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతాన్ని 'పెరి అర్బన్ రీజియన్'గా అభివృద్ధి చేస్తూ తయారీ రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇక ఆర్ఆర్ఆర్ వెలుపల ప్రాంతాలను 'రూరల్ అగ్రికల్చర్ రీజియన్'గా గుర్తించి వ్యవసాయం, అనుబంధ రంగాల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్ ఆర్థికాభివృద్ధికి దిశానిర్దేశం చేసేలా 'తెలంగాణ రైజింగ్--2047' మాస్టర్ ప్లాన్‌ను ప్రభుత్వం ఇప్పటికే సిద్ధం చేసిందని సీఎం వెల్లడించారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. హైదరాబాద్‌లో కాలుష్య నియంత్రణకు కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని సీఎం తెలిపారు. మూసీ నదిని పునరుజ్జీవింపజేసి నగర సంస్కృతితో అనుసంధానం చేసే దిశగా 'మూసీ రివర్ ఫ్రంట్' ప్రాజెక్టును చేపడుతున్నామని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా నగర పర్యావరణ పరిస్థితులు మెరుగుపడటమే కాకుండా పర్యాటకాభివృద్ధికి కూడా ఊతం లభిస్తుందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని సీఎం వెల్లడించారు. ఇప్పటికే ఆర్టీసీ ఈవీ బస్సులను ప్రవేశపెడుతున్నామని, కోర్ అర్బన్ రీజియన్‌లో ఆటోలను ఉచిత రెట్రోఫిటింగ్ ద్వారా ఈవీలుగా మార్చే కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలిపారు. సమావేశంలో నగర తాగునీటి సరఫరా, పట్టణాభివృద్ధి, మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులపై ఉన్నతాధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. హైదరాబాద్ అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం మరింత సహకారం అందించేలా చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంటరీ కమిటీని కోరింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టును కమిటీ సభ్యులు విప్లవాత్మక నిర్ణయంగా అభివర్ణించారు. హైదరాబాద్ జీవన ప్రమాణాలను మార్చగల సామర్థ్యం ఉన్న ఈ తరహా ప్రాజెక్టు దేశంలోనే ప్రత్యేకమని ప్రశంసించారు. రాష్ట్రంలో మహిళాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కూడా కమిటీ సభ్యులు అభినందించారు. సమావేశం ప్రారంభానికి ముందు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యులను సీఎం రేవంత్‌రెడ్డి సన్మానించారు. అనంతరం తెలంగాణ రైజింగ్--2047 విజన్ డాక్యుమెంట్‌ను కమిటీ సభ్యులకు అందజేశారు.

## తెలంగాణ రవాణా శాఖ కీలక నిర్ణయం..

# 17 లైసెన్స్ సేవలు ఇక ఆన్‌లైన్‌లోనే!

**ఆర్టీవో కార్యాలయాలకు వెళ్లకుండానే లైసెన్స్ సేవలు**

**ఆధార్‌తో ఇంటి నుంచే లైసెన్స్ పనులు పూర్తి చేసుకునే అవకాశం**

**లైసెన్స్ రెన్యూవల్, డూప్లికేట్ వంటి కీలక సేవలు ఆన్‌లైన్‌లోనే**

**త్వరలో 'నెక్ట్స్‌జెన్ ఎం-పరివాహన్' యాప్‌లోనూ ఈ సేవలు**



తెలంగాణలోని వాహనదారులకు రాష్ట్ర రవాణా శాఖ భారీ ఊరట కల్పించింది. డ్రైవింగ్ లైసెన్స్‌కు సంబంధించిన 17 రకాల సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోకి తీసుకొస్తూ 'ఫేస్‌లెస్' విధానాన్ని ప్రారంభించింది. ఇకపై చిన్న చిన్న పనుల కోసం ఆర్టీవో కార్యాలయాల చుట్టూ గంటల తరబడి తిరగాల్సిన అవసరం లేదని, ఆధార్ ధ్రువీకరణ ద్వారా ఇంటి నుంచే ఈ సేవలను పొందవచ్చని రవాణా శాఖ కమిషనర్ డాక్టర్ కె. ఇలంబర్తి తాజాగా ఒక ప్రకటనలో తెలిపారు. పారదర్శకతను పెంచడం, సేవలను వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కొత్త విధానం ద్వారా లెర్నర్ లైసెన్స్‌లో పేరు, చిరునామా, ఫొటో, సంతకం మార్పులు, డూప్లికేట్ లెర్నర్ లైసెన్స్ జారీ వంటివి సులభంగా చేసుకోవచ్చు. అలాగే, అత్యంత కీలకమైన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్, డూప్లికేట్ లైసెన్స్, లైసెన్స్ రీప్లేస్‌మెంట్, పుట్టిన తేదీ మార్పు, బయోమెట్రిక్ వివరాల సవరణ వంటి సేవలను కూడా ఫేస్‌లెస్ పద్ధతిలో అందిస్తున్నారు. ఈ సేవలను పొందడానికి పౌరులు అధికారిక 'సారథి' వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవచ్చు. వీటితో పాటు ప్రమాదకర వ్యర్థాల రవాణాకు అవసరమైన హజార్డస్ లైసెన్స్ ఎండార్స్‌మెంట్, డూప్లికేట్ పబ్లిక్ సర్వీస్ వెహికల్ (పీఎస్‌వీ) బ్యాడ్జ్ జారీ, లైసెన్స్ నుంచి ఏదైనా వాహన విభాగాన్ని తొలగించడం వంటి సేవలు కూడా ఆన్‌లైన్‌లోనే అందుబాటులో ఉంటాయి. రాష్ట్రంలో డిజిటల్ పాలనను పటిష్ఠం చేయడంలో భాగంగా, మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా నిర్మూలించి, పౌరులకు పారదర్శకమైన సేవలు అందించడమే ఈ ఫేస్‌లెస్ విధానం యొక్క ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుతం వెబ్‌సైట్ ద్వారా అందుబాటులో ఉన్న ఈ సేవలను త్వరలోనే 'నెక్ట్స్‌జెన్ ఎం-పరివాహన్' మొబైల్ యాప్‌లోనూ తీసుకురానున్నట్లు కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. దీనివల్ల స్మార్ట్‌ఫోన్ ద్వారా ఎక్కడి నుంచైనా సులభంగా పనులు పూర్తి చేసుకోవచ్చు. కార్యాలయాలపై పని భారాన్ని తగ్గించడంతో పాటు, ప్రజలకు సమయం, శ్రమ ఆదా కావాలనే ఉద్దేశంతో ఈ విప్లవాత్మక మార్పులు చేసినట్లు రవాణా శాఖ పేర్కొంది. వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.

# యాదవ సహకార కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు కృతజ్ఞతలు**

**బడ్జెట్‌లో నిధులు కేటాయించి యాదవుల అభివృద్ధికి తోడ్పడాలి**

**జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంటల జంగయ్య యాదవ్**



నాచారం (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా యాదవ సహకార కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా, తొలిసారిగా చైర్మన్‌ను నియమించడం యాదవుల సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు శుభసూచకమని సమితి పేర్కొంది. శనివారం ఈ మేరకు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంటల జంగయ్య యాదవ్ ఒక ప్రకటన విడుదల చేశారు.

**ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

యాదవుల చిరకాల ఆకాంక్షను గౌరవించి, వారి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కు జంగయ్య యాదవ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. యాదవుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేయడం అభినందనీయమని కొనియాడారు. కేవలం కార్పొరేషన్ ఏర్పాటుతోనే సరిపెట్టకుండా.. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించి యాదవ సమాజ అభివృద్ధికి తో డ్పాటునందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హదరాబాద్ నగరం కోకాపేటలోని యాదవసంఘ భవనాన్ని ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలని జంగయ్య యాదవ్ కోరుతున్నారు.

**నూతన చైర్మన్లకు శుభాకాంక్షలు**

యాదవ సహకార కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్న ఎం. రఘునాథ్ యాదవ్, వైస్ చైర్మన్ జి. భాస్కర్ యాదవ్లకు జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి తరపున ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే..గొర్రెల, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్‌గా నియమితులైన సరిత తిరుపతయ్య,పశు సంవర్ధక అభివృద్ధి సహకార చైర్మన్‌గా ఎంపికైన చరణ్ కౌశిక్ యాదవ్లకు కూడా సమితి అభినందనలు తెలిపింది. వీరంతా తమ పదవుల ద్వారా యాదవుల అభ్యున్నతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుడిగె శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు ధనశ్రీ సింహా యాదవ్ తదితరులు పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు.



## క్రైస్తవులకు ప్రత్యేక గ్రేవ్ యార్డులకు స్థలం కేటాయించాలి

నాచారం (వాయిస్ టుడే):క్రైస్తవులకు స్మశాన వాటికలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి డేవిడ్ ప్రవీణ్ ఆధ్వర్యంలో లాలాపేటలోని లోగోస్ గాస్పల్ చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రైస్తవ సంఘాల నాయకులు, ప్రతినిధులు మాట్లాడుతూ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం తార్నాక డివిజన్ పరిధిలోని క్రైస్తవులకు గత కొన్ని సంవత్సరాలుగా స్మశాన వాటికలు లేక క్రైస్తవులు మరణించిన సమయంలో సమాధి స్థలం దొరకక అంతిమ సంస్కార కార్యక్రమాల కోసం ఎన్నో ప్రయాసలు పాడాల్సి వస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే స్మశాన వాటిక స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రెవరెండ్ డాక్టర్ జి సుదర్శన్, రెవరెండ్ ఆచార్య అహరోన్ తీగుళ్ల, దయానంద్, ఎండి డేవిడ్ రాజ్, రెవరెండ్ జాన్ ప్రశాంత్, జి బ్రెయిన్ నార్డ్, రెవరెండ్ ఎ. రాజేష్ ,ఎం ప్రభాకర్, సిహెచ్ జార్జ్ తదితరులు ఉన్నారు.ద



## బలం, భక్తి, బుద్ధికి ప్రతీక హనుమంతుడు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

కుత్బుల్లాపూర్ మే 09(వాయిస్ టుడే ): 128 – చింతల్ డివిజన్ హెచ్ఎంటి కాలనీలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయం ప్రాంగణంలో నిర్వహించిన హనుమాన్ పూజా కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....బలం, భక్తి, బుద్ధికి ప్రతీక హనుమంతుడు అని, పవనసుత హనుమాన్ స్వామి వారి కృపాకటాక్షలు భక్తులపై సంపూర్ణంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వెంకట్, దిలీప్, రాజు గౌడ్, నాయకులు వేణు యాదవ్, అరుణ్, కిషోర్ చారి, రాకేష్ జలిగాం తదితరులు పాల్గొన్నారు.



## హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఘనంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం

**ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రి సీతక్క**

నాగారం, మే 9:–(వాయిస్ టుడే): కీసర దాయర లో హేమాద్రి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం మరియు ఆలయ పునరుద్ధరణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ శుభకార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ కందాడి హన్మంత్ రెడ్డి, అంజిరెడ్డి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు సీతక్క, ములుగు జిల్లా డీసీసీ అధ్యక్షులు అశోక్, టిజిఎస్పీపిసిఆర్ మెంబెర్ సరిత, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్.వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవిడె కుమార్, ముదిగొండ రమేష్, పవన్ గౌడ్, బండిరాళ్ల భాస్కర్, యాసారం నాగేష్, బర్రె నాగరాజు, సాయిరాం రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు, యువజన నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా వేంకటేశ్వరస్వామి విగ్రహా ప్రతిష్ఠ

**సీఎం తరుపున పట్టు వస్త్రాలు సమర్పించిన ఎంపి వేం నరేందర్ రెడ్డి**



నాగారం, మే 9:–(వాయిస్ టుడే) అంగరంగ వైభవంగా రాంపల్లిదాయరలో హేమాద్రి శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్ట మహోత్సవాలు శాస్త్రోక్తంగా, వేదపండితుల వేద ఘోష మధ్య కన్నులపండువగా జరిగింది. వందలాది మంది భక్తుల భక్తి పారవశ్యం మధ్య శనివారం టిటిడి దేవస్థానం ప్రధాన అర్చకులు పూజ్యశ్రీ వేణుగోపాల దీక్షితులు చేతుల మీదుగా శ్రీవారి యంత్ర, విగ్రహా ప్రతిష్ట మహోత్సవం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి తరపున సీఎం ముఖ్య సలహాదారు, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. పంచాహ్నిక దీక్ష తో సాగిన ఈ ప్రతిష్ఠ అనంతరం భక్తులకు తీర్ధప్రసాదాలు, అన్నప్రసాద వితరణగావించారు. ఈ ఉత్సవాలలు రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, హిందు ధర్మ ప్రచారకులు స్వామి రాధా మనోహర్ దాస్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామకృష్ణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత్ రావు, మలిపెద్ది సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలంగౌడ్, మేడ్చల్, ములుగు జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, అశోక్ తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు. వీరిని ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి సత్కరించి, శ్రీవారి చిత్ర పటాన్ని అందజేశారు.



## హిమాద్రి వెంకటేశ్వర స్వామి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మే 09(వాయిస్ టుడే): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండల పరిధిలోని రాంపల్లి దయర లో అంగరంగ వైభవంగా జరిగిన హిమాద్రి వెంకటేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పెద్దలు రాజ్యసభ సభ్యులు వేయం నరేందర్ రెడ్డి కలిసి మాజీ శాసనసభ్యులు శ్రీశైలం గౌడ్ ఈ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించి,ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి ఆ స్వామివారి తీర్థప్రసాదాలు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్ ఉప్పల్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి , దేవాలయ కమిటీ చైర్మన్ కందడి హనుమంత్ రెడ్డి, అంజిరెడ్డి మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## రోడామేస్త్రి నగర్ డివిజన్ పరిధిలో లెనిన్ నగర్‌లో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం

**సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్**

కుత్బుల్లాపూర్ మే 09(వాయిస్ టుడే ): రోడామేస్త్రి నగర్ డివిజన్ పరిధిలో లెనిన్ నగర్ నూతన అధ్యక్షుడిని సన్మానించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని రోడా మేస్త్రి నగర్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి లెనిన్ నగర్ కాలనీ అధ్యక్షుడికి జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన పింగళి రాజిరెడ్డి కార్పొరేటర్ జగన్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ జగన్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా విజయం సాధించిన రాజిరెడ్డి సెక్రటరీ. సిహెచ్ సాయిలు శుభాకాంక్షలు అభినందనలు తెలియపరుస్తూ, కాలనీ అభివృద్ధికి నూతన అధ్యక్షుడు మరియు వారి కార్యవర్గం కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ కాలనీ సభ్యులు తార సింగ్, రామ్ నరసయ్య, మల్లారెడ్డి.రవీందర్ రెడ్డి, భాస్కర్. తదితరులు పాల్గొన్నారు.



## జనగణనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి

నాగారం, మే 9:–(వాయిస్ టుడే): జనగణనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణిరెడ్డి పేర్కొన్నారు. నాగారం డివిజన్ పరిధి మారుతి గార్డెన్స్ లో ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన భారత్ జన గణన 2027 అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడుతూ జనగణన అనేది దేశ అభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో నాగారం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పు శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ లీడర్ జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తెల్ల శ్రీధర్ నాగారం రాంపల్లి ఆల్ కాలనీస్ ప్రెసిడెంట్ వేణుగోపాలరావు, ఆల్ కాలనీస్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ రాజు, ఆల్ కాలనీస్ కమిటీ సభ్యులు మున్సిపల్ సిబ్బంది వివిధ కాలనీలకి చెందిన కాలనీ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు పాల్గొనడం జరిగింది... ఈ సందర్భంగా వివిధ కాలనీ వాసులు తమ కాలనీలో ఉన్న సమస్యలు వినతి పత్రం రూపంగా డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డికి ఇవ్వడం జరిగింది.



## నీటి సమస్య నివారణకు ముందడుగు

కుత్బుల్లాపూర్ మే 09(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జగద్గిరిగుట్ట, జగద్గిరినగర్ ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి బిజేపి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జె.కె శేఖర్ యాదవ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ ఎంపి నిధుల ద్వారా రూ.8 లక్షల వ్యయంతో రెండు నూతన బోర్‌వెల్ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో మెడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక నాయకులు శ్రీహరి, రాజేష్, యాదగిరి యాదవ్, రవి, ప్రసాద్, నాగరాజు, సుధాకర్, రాజు, రమేష్, జానకిరామ్, జగదీశ్, మహిళా నాయకులరు, బస్తీ పెద్దలు, ప్రజలు మరియు తదితురులు పాల్గొన్నారు.

## స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్)పై అవగాహన కార్యక్రమం



పటాన్ చెరు (వాయిస్ టుడే) : ఇస్నాపూర్ పురపాలక సంఘం పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ప్రతి ఒక్కరూ స్వీయ గణన చేసుకోవాలని తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించడం జరిగింది. మరియు భారత ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న (సర్) స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగినది. రివిజన్లో భాగంగా 2002లో ఓటరుగా నమోదయి ఉండి 2025 సంవత్సరంలో ఓటరు జాబితాలో ఉన్నవారు ప్రతి ఒక్కరూ మొత్తం మ్యాపింగ్ చేయించుకోవాలని కోరడం జరిగినది. అందరు బిఎల్వోలు కలిసి ప్రస్తుతం ఓటర్ వివరాలతో మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని సూచించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోటే సుమలత, మున్సిపల్ కమిషనర్ బి వెంకట్ కిషన్ రావు, కౌన్సిలర్లు నరేందర్ రెడ్డి, సంతోషి , డ్వాక్రా గ్రూపు సంఘాల ఆర్పోలు, స్థానిక ప్రజలు, బి ఎల్ వో లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..
హైదరాబాద్
ఆదివారం 10 మే 2026

# మోదీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## ఈటెల రాజేందర్ పిలుపు



కూకట్‌పల్లి: మే 9(వాయిస్ టుడే): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు హైదరాబాద్‌కు విచ్చేస్తున్న సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఆధ్వర్యంలో గాయత్రి గార్డెన్స్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, భారతదేశ ప్రతిష్టను ప్రపంచ స్థాయిలో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సభకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, భద్రత, ఇతర సౌకర్యాల పరంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. "దేశం కోసం మోదీ... మోదీ కోసం మనం" అనే నినాదంతో దేశ సేవ కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రధాని నాయకత్వానికి మద్దతుగా ప్రతి ఒక్కరూ సభలో పాల్గొనాలని కోరారు. దేశ అభివృద్ధి కోసం మోదీ చేస్తున్న కృషి ప్రతి భారతీయుడికి గర్వకారణమని పేర్కొన్న ఈటెల రాజేందర్, ప్రజల భాగస్వామ్యంతో సభను చారిత్రాత్మక విజయంగా నిలపాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా, కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజల సేవే తన ప్రధాన లక్ష్యమని, ప్రజాసేవ కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలిపారు. తెలంగాణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మోదీ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట

### తెల్లాపూర్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో పాల్గొన్న పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రాపురం : సమాజ నిర్మాణంలో విశ్వబ్రాహ్మణుల సేవలు అత్యంత ప్రశంసనీయమని.. వారి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం తెల్లాపూర్ డివిజన్ పరిధిలో గల శ్రీ శ్రీ శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మల్లారెడ్డి, దేవేందర్ యాదవ్, లచ్చి రామ్ నాయక్, బాబ్జి, శ్రీశైలం, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




## బోరబండలో సైబర్ క్రైమ్ అవగాహనా కార్యక్రమం

జూబ్లీహిల్స్ 9 మే వాయిస్ టుడే: బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్ కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో బోరబండ ఇన్‌స్పెక్టర్ సురేంద్ర గౌడ్, సబ్ ఇన్‌స్పెక్టర్ నాగుల్ మీరా,సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ వారియర్ సరితతో పాటు పోలీస్ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ కాల్స్, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా ఫ్రాడ్స్‌పై అవగాహన కల్పించారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత బ్యాంక్ వివరాలను ఎవరికీ ఇవ్వవద్దని సూచించారు. సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం పోలీసులు సూచించిన భద్రతా చర్యలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోహరి కిషోర్ గౌడ్.. సింగారి శ్రీనివాస్.బాల స్వామి . విజయ్..వినాయక నగర్ బస్తి వాసులు పాల్గొన్నారు



## 17 మే రోజున వినాయక నగర్ బస్తీ ఎన్నికలు

### బోరబండ సి ఐ. సురేందర్ గౌడ్‌ను వినతి పత్రం అందించిన వినాయక్ నగర్ కమిటీ సభ్యులు

జూబ్లీహిల్స్ 9 మే (వాయిస్ టుడే): ఎస్ పి ఆర్ హిల్స్ వినాయక నగర్ బస్తీ వాసులు శనివారం రోజున బస్తీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సురేంద్ర గౌడ్ బోరబండ సిఐ ను కలిసి వినతి పత్రం ఇచ్చి సమాచారం అందజేశారు. మే 17 ఆదివారం జరిగే వినాయక్ నగర్ బస్తీ ఎన్నికలపై చర్చించిన వారు, సుమారు 450 ఇళ్లకు ప్రతి ఇంటి నుంచి రెండు ఓట్ల చొప్పున ఎన్నికలు నిర్వహించే అంశాన్ని వివరించారు. గొడవలు జరగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని బోరబండ సీఐ తెలిప్యారు.. ఈ కార్యక్రమంలో వినాయక్ నగర్ బస్తివాసులు పాల్గొన్నారు.




## డ్రైనేజ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

అల్లాపూర్ 9 మే( వాయిస్ టుడే ): అల్లాపూర్ డివిజన్ సర్దార్‌నగర్‌లోని సి బ్లాక్‌లో నెలకొన్న పలు డ్రైనేజ్ సమస్యలపై స్థానిక నాయకురాలు ఆస్మా బేగం స్పందించారు. ఈ సమస్యలను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్ష్మణ్ గౌడ్‌ను కలిసి వివరించి, వెంటనే పరిష్కారం చూపాలని కోరారు. కాలనీలో డ్రైనేజ్ నీరు నిల్వ ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె తెలిపారు. స్థానిక ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని లక్ష్మణ్ గౌడ్‌ను ఆస్మా బేగం విజ్ఞప్తి చేశారు.



## మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

కూకట్‌పల్లి: మే 9(వాయిస్ టుడే): టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ శనివారం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సెక్రటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన బండి రమేష్‌ను మంత్రి అభినందించారు. అనంతరం పూల బొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా కులానికి తగిన సేవలు అందించడంతో పాటు, ప్రభుత్వ సహకారంతో కమ్మ కులంలోని పేదలను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని మంత్రి సూచించారు. అవసరమైన సహాయ సహకారాలు అందించి సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తనను కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు, అలాగే మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు బండి రమేష్ కృతజ్ఞతలు తెలిపారు.




## వి. హనుమంతరావు నిరాహార దీక్షకు మున్నూరు కాపు మహాసభ సంఘీభావం

హైదరాబాద్: మే 9(వాయిస్ టుడే): మున్నూరు కాపు ముద్దుబిడ్డ, భీష్మపితామహుడు, ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న జనగణనలో కుల గణన ప్రక్రియను కూడా చేర్చాలని, బీసీలకు జరుగుతున్న అన్యాయంపై నిరసనగా శనివారం తన నివాసంలో చేపట్టిన నిరాహార దీక్షకు మున్నూరు కాపు మహాసభ తరపున సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మహాసభ నాయకులు వి. హనుమంతరావును కలిసి తమ మద్దతు ప్రకటించారు. బీసీల హక్కులు, సంక్షేమం కోసం కుల గణన అవసరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి గండు సతీష్ కుమార్, కార్యదర్శి చెల్మిల్లి మహేష్ కుమార్, కార్యాలయ కార్యదర్శి ఆకుల రాకేష్, మహాసభ కార్యవర్గ సభ్యులు దయానంద్ (బాబు), కొమ్ము దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు



బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు ఆకాంక్ష-నిఖిల్ రెడ్డిలకు తన ఆశీస్సులు అందజేశారు.ఉంద్యాల హన్మంతరెడ్డి-వసంత దంపతుల ఏకైక కుమార్తె ఆకాంక్ష పెళ్లి లొంకల్ పల్లి వాస్తవ్యులు లింగరెడ్డిగారి శ్రీధర్ రెడ్డి-రజిత దంపతుల ఏకైక కుమారుడు నిఖిల్ రెడ్డితో శనివారం ఘనంగా జరిగింది.హైదరాబాద్ శంషాబాద్ మైఫేర్ కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి నూతన వధూవరులు ఆకాంక్ష-నిఖిల్ రెడ్డిలను ఆశీర్వదించారు, వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని డిమాండ్

### ప్రధాని మోదీకి ఎంపీ వద్దిరాజు విజ్ఞప్తి



హైదరాబాద్, (వాయిస్ టుడే): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి పలు కీలక అంశాలపై విజ్ఞప్తి చేశారు. ప్రధాని హైదరాబాద్ పర్యటన నేపథ్యంలో విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణకు సంబంధించిన పలు డిమాండ్లను ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం పాలమూరు-రంగారెడ్డి సాగునీటి పథకానికి జాతీయ హోదా కల్పించి, తగిన నిధులు విడుదల చేయాలని కోరారు. అలాగే బయ్యారం ఉక్కు కర్మాగారం స్థాపనకు ఆమోదం తెలపాలని, ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదే విధంగా రాష్ట్రంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) ఏర్పాటు చేయాలని, గిరిజన యూనివర్సిటీకి అదనపు నిధులు కేటాయించాలని కోరారు. మామునూరు, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు.భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించే భక్తుల సౌకర్యార్థం కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం నిర్మించాలని కోరిన ఎంపీ, భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) రైల్వే స్టేషన్‌కు డివిజన్ హోదా కల్పించాలని కూడా విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో 33 జిల్లాలు ఉన్నప్పటికీ కేవలం 16 జవహర్ నవోదయ పాఠశాలలే ఉన్నాయని పేర్కొంటూ, ప్రతి జిల్లాకు ఒకటి చొప్పున మరిన్ని పాఠశాలలు మంజూరు చేయాలని కోరారు. అదనంగా రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రెండు సైనిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భద్రాచలం పరిసర ప్రాంతాల్లోని ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో విలీనం చేయాలని, జనగణనలో కుల గణన చేపట్టాలని, చట్టసభల్లో ఓబీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఓబీసీల అభ్యున్నతికి కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

# బీసీ కులగణనపై ప్రధాని స్పష్టమైన హామీ ఇవ్వాలి

### జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి



హైదరాబాద్, మే 09: ప్రధాని నరేంద్రమోదీ హైదరాబాద్ సభలో జనగణనలో బీసీ కులగణనపై స్పష్టమైన హామీ ఇవ్వాలని జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం కాచిగూడలో నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీసీలకు న్యాయం జరగాలంటే డిజిటల్ జనగణనలో ఓబీసీ కాలమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ వస్తున్న సందర్భంగా బీసీల తరపున స్వాగతం పలుకనున్నట్లు తెలిపారు. సభలో బీసీ కులగణనపై ప్రధాని మోదీ స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన కోరారు. బీసీలకు కేంద్ర ప్రభుత్వం ఏమి చేసిందో సభలో తెలియజేయాల్సిన బాధ్యత ప్రధానిపై ఉందని అన్నారు. దశాబ్దాలుగా బీసీలు కులగణన కోసం పోరాటం చేస్తున్నారని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న డిజిటల్ జనగణనలో ఓబీసీ కాలమ్ లేకపోవడం బీసీలకు తీవ్ర అన్యాయమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో సగానికి పైగా ఉన్న బీసీల జనాభా లెక్కలను ఎందుకు దాచి పెడుతున్నారని ఆయన ప్రశ్నించారు. మహిళా బిల్లులో ఓబీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రధాని హైదరాబాద్ సభలో బీసీలకు స్పష్టమైన హామీ ఇవ్వాలని, లేకపోతే దేశ వ్యాప్తంగా బీసీలు ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జాతీయ బీసీ దళ్ నేతలు సందీప్, రమణ రాజు, వివిధ కులసంఘాల నేతలు పాల్గొన్నారు.





# రైతుల ఉసురుబోసుకున్న కాంగ్రెస్

## కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఫైర్

మహబూబ్నగర్ జిల్లా (ప్రతినిధి) మే 9 జడ్చర్ల: అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, పండించిన పంటను అమ్ముకోవడానికి రైతులు రోడ్డెక్కాల్సిన దుస్థితి రావడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని మాజీ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి మండిపడ్డారు. శనివారం జడ్చర్ల, కల్వకుర్తి 167వ జాతీయ రహదారిపై స్నేహ ఇండస్ట్రియల్ వద్ద ఆందోళన చేస్తున్న మొక్కజొన్న రైతులకు ఆయన మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జడ్చర్ల పత్తి మార్కెట్‌లో కొనుగోలు చేసిన మొక్కజొన్నను గోదాములకు తరలించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని లక్ష్మారెడ్డి విమర్శించారు. సుమారు 40 రోజులుగా రైతులు మార్కెట్‌లోనే పడిగాపులు కాస్తున్నారని, అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 5 రోజుల క్రితమే అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంపై ఆయన నిలదీశారు. నాగసాల గోదాం వద్దకు 40 ట్రాక్టర్లు వెళ్తే, కేవలం 4 ట్రాక్టర్లను మాత్రమే అన్‌లోడ్ చేసి మిగతా వారిని రాత్రంతా రోడ్డుపైనే ఉంచడం దారుణమన్నారు. రాష్ట్రంలో సాగు విస్తీర్ణం, దిగుబడిపై ప్రభుత్వానికి కనీస అంచనా లేదని లక్ష్మారెడ్డి విమర్శించారు. గన్నీ బ్యాగులు, హమాలీలు, లారీలు, గోదాముల వంటి అంశాలపై ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే నేడు రైతులు ఇక్కట్లు పడుతున్నారు. పండించడానికి పడే కష్టం కంటే, అమ్ముకోవడానికి రైతులు ఎక్కువ కష్టపడాల్సి వస్తోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. జడ్చర్ల మార్కెట్‌లో ఉన్న 40 వేల బస్తాల మొక్కజొన్నను వెంటనే గోదాములకు తరలించాలి. మిగిలిన పంటను తక్షణమే కొనుగోలు చేయాలి. రైతులకు రవాణా, అన్‌లోడింగ్ సమస్యలు లేకుండా చూడాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల సమస్యను పరిష్కరించకపోతే, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు. రైతులకు బిఆర్ఎస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నిరసనలో లక్ష్మారెడ్డితో పాటు టిఆర్ఎస్ పార్టీ శ్రేయులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## మే 11 నుండి ఎలగందల్ మోడల్ స్కూల్‌లో వేసవి తరగతులు ప్రారంభం

### అన్ని పాఠశాలాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### ప్రిన్సిపాల్ కోడిమ్యాల శ్రీనివాస్



కరీంనగర్ రూరల్,మే 09(వాయిస్ టుడే): ఈ నెల 11 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు విద్యార్థులకు ప్రత్యేక వేసవి తరగతులు నిర్వహిస్తున్నామని అన్ని పాఠశాలల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎలగందల్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు.6 వ తరగతి నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, గేమ్స్, సంగీతం, నృత్యంలలో శిక్షణ ఇస్తామని, అంతే కాకుండా శిక్షణ తరగతులకు హాజరయ్యే విద్యార్థులకు స్నాక్స్ అందిస్తామని కావున విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోడిమ్యాల శ్రీనివాస్ తెలిపారు.



## పోచమ్మ వాడ ప్రభుత్వ పాఠశాలలో బోరు వేయించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

### బోర్ వెల్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ మాసం గణేష్

కరీంనగర్, మే09(వాయిస్ టుడే): పట్టణంలోని 39 వ డివిజన్ పోచమ్మవాడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నీటి అవసరాల కోసం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బోరు వేయించారు.బోర్ వెల్ ను స్థానిక కార్పొరేటర్ కార్పొరేటర్ మాసం గణేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాసం గణేష్ మాట్లాడుతూ పాఠశాలలో నీటి సమస్య ఉందనే విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకు వెళ్ళగానే ఆయన వెంటనే స్పందించి బోర్ మంజూరు చేయించారని తెలిపారు. పాఠశాల అవసరాల కోసం బోర్ వేయించిన కేంద్రమంత్రి బండి సంజయ్ కి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డి. హరీష్,ఉపాధ్యాయులు ఎం. రాజు,అంగన్వాడీ టీచర్ పద్మ, గోనెల రమేష్ ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## బొమ్మ శ్రీరామ్‌ను అభినందించిన కవ్వంపల్లి

### తండ్రి బాటలో ప్రజాసేవ కొనసాగించాలని హితవు

మానకొండూర్, మే 09(వాయిస్ టుడే): రాష్ట్ర మున్నూరు కాపు సహకార కార్పొరేషన్ చైర్మన్ గా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నియామకంపై తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్,మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.ఈ మేరకుహైదరాబాద్ లోని శ్రీరామ్ చక్రవర్తి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా,పీసీసీ ప్రధాన కార్యదర్శిగా,పీసీసీ సభ్యునిగా,ఏపీ హౌజ్ ఫెడ్ చైర్మన్,మున్నూరుకాపు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షునిగా, కాంగ్రెస్ పార్టీ విద్యార్థి వసతి గృహం ట్రస్టు చైర్మన్ గా,రాష్ట్ర మున్నూరు కాపు అపెక్స్ కమిటీ సభ్యునిగా అందించిన సేవలకు గుర్తింపుగానే మున్నూరు కాపు సహకార కార్పొరేషన్ చైర్మన్ పదవి లభించినట్టుగా ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలతోపాటు రాష్ట్రస్థాయిలో కీలకమైన నాయకులతో సత్సంబంధాలు కొనసాగించడం కూడా పదవి రావడానికి మరోకారణమని ఆయన పేర్కొన్నారు.సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే దివంగత బొమ్మ వెంకటేశ్వర్ మూడు దశాబ్దాలకు పైగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బలహీనవర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించారని,అదే క్రమంలో కాపు సామాజికవర్గ పురోగతికి ఆయన చేసిన కృషి మరువలేనిదని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు.తండ్రి బాటలో ఆయన స్ఫూర్తితో సామాజిక సేవ కొనసాగించాలని,చైర్మన్ గా మున్నూరు కాపు సామాజికవర్గ ఉన్నతికి పాటుపడాలని ఆయన ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిని కోరారు.

## గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

### శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే



హైదరాబాద్, మే 09: హిందూవుల ఆరాధ్యదైవమైన గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని శివసేన గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 19న జాతీయ సెలవు దినంగా ప్రకటించే విధంగా ప్రధాని నరేంద్రమోదీకి బీజేపీ రాష్ట్ర శాఖ పక్షాని విజ్ఞప్తి చేయాలని ఆయన కోరారు. ప్రధాని నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన ఆదివారం హైదరాబాద్ వస్తున్న సందర్భంగా ప్రధానిని కలిసి వినతి పత్రం అందించనున్నట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్ లో గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించే విధంగా గోమాత బిల్లును పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కూతురు ఐఎఫ్ఎస్‌కు ఎంపిక

### ఎస్పీ సన్మానం -- జిల్లాకు గర్వకారణం



సూర్యాపేట, మే 9 (వాయిస్ టుడే): సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ చల్లా యాదగిరి కుమార్తె యామిని ఇండియన్ ఫారెస్ట్ సర్వీసెస్ (IFS) కు ఎంపికై జిల్లా ప్రజలకు గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ నరసింహ ఐపిఎస్, హెడ్ కానిస్టేబుల్ యాదగిరి మరియు ఆయన కుమార్తె యామినిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించే సిబ్బంది పని ఒత్తిడిని ఎదుర్కొంటూనే కుటుంబానికి సమయం కేటాయించి పిల్లలను ఉన్నత చదువులకు ప్రోత్సహించడం అభినందనీయమని ఎస్పీ పేర్కొన్నారు. యామిని సివిల్ సర్వీసెస్‌కు సన్నద్ధమైన విధానం, శిక్షణ గురించి ఎస్పీ అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం మిఠాయిలు పంచి అభినందనలు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ యాదగిరిని కూడా కూతురు సమక్షంలో సన్మానించి, మంచి లక్ష్యాన్ని సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. పోలీస్ సిబ్బంది తమ పిల్లల భవిష్యత్తుపై దృష్టి పెట్టి వారికి సరైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, పోలీస్ సంక్షేమ ఆర్ఎస్ఐ సాయిరాం తదితర సిబ్బంది పాల్గొన్నారు. మున్నూరు కాపు సమాజానికి చెందిన యామిని ఈ విజయంతో సమాజానికి కీర్తి తీసుకువచ్చిందని పలువురు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సంగాని వెంచర్స్ అధినేత సంగాని రజనీకాంత్, తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ పటేల్, మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ తూడి జనార్దన్ పటేల్ తదితరులు అభినందనలు తెలియజేశారు.



## బొమ్మలమ్మ గుట్ట సందర్శన

### చారిత్రక శాసనాలపై అధ్యాపకుల అధ్యయనం

గంగాధర మండలం కురిక్యాల గ్రామ పరిధిలోని చారిత్రక ప్రాధాన్యత గల బొమ్మలమ్మ గుట్టను వేములవాడ SRR సంస్కృత కళాశాల అధ్యాపకులు సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ. మల్లారెడ్డి, చరిత్ర పరిశోధకురాలు మరియు ఉపన్యాసకురాలు డాక్టర్ సంధవేణి తిరుపతి, సంస్కృత ఉపన్యాసకులు ప్రకాష్ కలిసి గుట్టపై ఉన్న సంస్కృత, తెలుగు, కన్నడ భాషల శాసనాలను పరిశీలించారు. ఈ పరిశీలనలో స్థానిక కొండన్నపల్లి వాస్తవ్యులు, తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సహకార సంఘం అధ్యక్షుడు రేండ్ల రాజేష్ మార్గదర్శకత్వం వహించారు. బొమ్మలమ్మ గుట్టకు చరిత్రలో ఉన్న ప్రాధాన్యత, అలాగే తెలుగు, కన్నడ, సంస్కృత సాహిత్యాల్లో దాని స్థానం గురించి రాజేష్ అధ్యాపకులకు వివరించారు. బొమ్మలమ్మ గుట్ట పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమం గురించి తెలుసుకున్న ప్రిన్సిపాల్ మల్లారెడ్డి, ఆ కృషిని ప్రశంసించారు. భవిష్యత్ తరాలకు ఈ గుట్ట ఒక విలువైన వారసత్వ సంపదగా నిలిచేలా కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్శన ద్వారా బొమ్మలమ్మ గుట్ట చారిత్రక, సాంస్కృతిక విలువలు మరింత వెలుగులోకి వచ్చాయి.






# కరీంనగర్ జిల్లా బంద్‌కు బిఆర్ఎస్ పిలుపు

## మాజీ మంత్రి గంగుల,మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ అరెస్ట్

కరీంనగర్,మే 09(వాయిస్ టుడే): జిల్లాలో రాజకీయ ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి.కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపస్ కార్యాలయంపై బీజేపీ చేసిన దాడులకు నిరసనగా బీఆర్ఎస్ శ్రేణులు జిల్లావ్యాప్తంగా ఆందోళనలకు దిగాయి.పలు వ్యాపార సంస్థలు,షాపులను స్వచ్ఛందంగా బంద్ చేయిస్తూ సర్దార్ రవీందర్ సింగ్ పార్టీ నాయకులతో కలిసి నిరసనలు చేపట్టారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను ఇంటివద్దే గృహనిర్బంధం చేసి ఆ తరువాత ఆయనను ఇతర నాయకులను అరెస్ట్ చేసి పిటిసికి తరలించారు.ఈ సందర్భంగా నాయకులకు పోలీసులకు వాగ్వివాదంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా,కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దోపిడీలకు పాల్పడిన దొంగలను వదిలి,శాంతియుతంగా స్వచ్ఛందంగా ప్రశాంత వాతావరణంలో బంద్ కార్యక్రమం నిర్వహిస్తున్న తమను ఇలా గృహనిర్బంధం చేయడం సిగ్గు చేటని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.బందు కార్యక్రమంలో నాయకులు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, చల్లా హరిశంకర్,మాజీ కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్,ఎడ్ల అశోక్, ఏనుగు రవీందర్ రెడ్డి, తిరుపతి నాయక్ పాల్గొన్నారు.



## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లాలో స్పెషల్ లైఫ్ మెంబెర్ షిప్ డ్రైవ్

కరీంనగర్,మే 09(వాయిస్ టుడే): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కరీంనగర్ జిల్లాలో లైఫ్ సభ్యత్వం స్పెషల్ డ్రైవ్ స్టార్ట్ ఇయ్యినది కావున కరీంనగర్ జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ స్పెషల్ లైఫ్ సభ్యతం తీసికునేల చూడాలని అడిషన్సల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అశ్విని తానాజీ వకడే ను కోరారు.ఈ కార్యక్రమంలో లైఫ్ మెంబెర్ షిప్ స్పెషల్ డ్రైవ్ ఇంచార్జ్ జిల్లా ఆఫీసర్స్ ,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి,ట్రెజరర్ పోరెడ్డి శ్రీహరి రెడ్డి, కమిటీ సభ్యుడు ఇంజనీర్ కోల అన్నా రెడ్డి పాల్గొన్నారు.



## మానవీయ కోణాన్ని ఆవిష్కరించే పాటలు రావాలి

**ప్రజలజీవన విధానాలపై, పాలకుల ప్రజా వ్యతిరేక చర్యలపై పాటలు తూటాల్లాగా పాడాలి**

**ప్రజానాట్య మండలి కళాకారుల శిక్షణా శిబిరం ప్రారంభించిన చాడ వెంకటరెడ్డి**

కరీంనగర్, మే 09(వాయిస్ టుడే): సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని మానవీయ కోణంలో ఆలోచించే విధంగా పాటలు రావాలని,ప్రజల జీవన ప్రమాణ స్థితిగతులపై కళాకారులు పాటలు పాడాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కళాకారులకు పిలుపునిచ్చారు.స్థానిక కరీంనగర్ లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ లో తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో రెండు రోజులపాటు జరిగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా కళాకారుల శిక్షణ శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ కళాకారుల గళం,కలం నుండి ప్రజల ఇతి హాసాలు,వారి జీవిన శైలి, కష్ట,సుఖాలు కళ్ళకు కట్టినట్లు ప్రతిబింబించే విధంగా రచనలు, పాటలు ఉండాలన్నారు.ఆనాడు నిజాం నవాబ్ రజాకార్ల ఆగడాలను ఎదిరించడానికి బండెనక బండి గట్టి పదహారు బండ్లు గట్టి ఏ బండ్లో పోతావ్ కొడుకో నైజాం సర్కారోడా అనే పాట ప్రజల గుండెల్లో ఆలోచనలు రేకెత్తించాయని,అదే తరహా లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన అనేక పోరాటాలకు ఊతమిచ్చింది,ఊపిరి పోసింది పాటేనని,కళాకారులేనని, ప్రజానాట్యమండలి కళాకారులు కూడా వారి ఆటా,పాటలతో ఉద్యమాలకు ఊపిరి పోశారని అన్నారు.సందర్భాన్ని బట్టి పాటలు పాడాలని,పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తే వాటిపై ప్రజలను చైతన్యవంతం చేయడానికి పాట తూటాలాగా మారాలని,కళ కల కోసం కాదు ప్రజల కోసం అనే నినాదాన్ని నిజం చేయడానికి అన్ని రంగాల కళాకారులు కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కళాకారుడిపై ఉందని వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.కళాకారులకు పుట్టినిల్లులాంటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కళారంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని అందుకు ఈ శిక్షణా శిబిరం ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ,సిపిఐ కరీంనగర్,పెద్దపల్లి,సిరిసిల్ల జిల్లాల కార్యదర్శులు పంజాల శ్రీనివాస్, తాంద్ర సదానందం,మంద సుదర్శన్, ఇప్టా జాతీయ కౌన్సిల్ సభ్యులు కవ్వంపల్లి స్వామి,ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నం లక్ష్మీనారాయణ,జిల్లా కార్యదర్శి దుడ్డేల సమ్మయ్య,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, బోయిని అశోక్,కసిరెడ్డి సురేందర్ రెడ్డి,గూడెం లక్ష్మీ,కళాకారులు వరకోలు సదయ్య, ఏ.రాజయ్య, కోమల,సరిత,రమ,విజయ్, ఎస్.రాములు పాల్గొన్నారు.

## నేడు పాస్ పోర్ట్ షార్ట్ ఫిలిం విడుదల

**పాల్గొననున్న పలువురు ప్రముఖులు**




బోయినపల్లి ఏప్రిల్ 9 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన పెద్దల శ్రీకాంత్ నటించిన పాస్ పోర్ట్ షార్ట్ ఫిలిం బోయిన పల్లి మండల కేంద్రంలో సాయంత్రం ఏడు గంటలకు విడుదల చేయనున్నట్లు నటుడు శ్రీకాంత్ తెలిపారు . బోయినపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ చిన్న ప్రయత్నంగా షార్ట్ ఫిలిం తీసి యువతకు మంచి మెసేజ్ అందించాలన్న ఉద్దేశంతో ఈ చిత్రం తీసినట్టు తెలిపారు. ఆదివారం సాయంత్రం పలువురు ప్రముఖులతో షార్ట్ ఫిలిం ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. సమాజంలో నిత్యం జరిగే యదార్థ సంఘటనలను కళ్లకు కట్టినట్లు ఈ చిత్రంలో చూపించడం జరిగిందని తెలిపారు ప్రతి ఒక్కరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రైతుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుంది

**ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**మధురనగర్‌లోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ**



గంగాధర,మే 09(వాయిస్ టుడే):రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని మధురనగర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,కొనుగోళ్లలో వేగం పెంచాలని అధికారులను అదేశించి,ఇతర పార్టీల నాయకులు చేస్తున్న అబద్దపు ప్రచారాన్ని నమ్మవద్దని రైతుల శ్రేయస్సు కోసం ప్రజా ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుని ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు.

# బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు

**మైనర్ బాలిక ఫిర్యాదుతో పేట్ బషీరాబాద్‌లో కేసు నమోదు**

**మద్యం తాగించి అత్యాచారానికి పాల్పడ్డాడంటూ ఆరోపణలు**

**హనీ ట్రాప్ చేసి రూ.5 కోట్లు డిమాండ్ చేశారంటున్న భగీరథ్**

**పరస్పర ఆరోపణలతో రాజకీయ, సామాజిక వర్గాల్లో సంచలనం**



కరీంనగర్, మే 09(వాయిస్ టుడే): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ చుట్టూ వివాదం మరింత ముదురుతోంది.ఇప్పటికే బ్లాక్‌మెయిలింగ్,బెదిరింపుల ఆరోపణలతో కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన భగీరథ్‌పై తాజాగా పోక్సో కేసు నమోదవడం సంచలనంగా మారింది. తమ 17 ఏళ్ల మైనర్ కుమార్తెకు మద్యం తాగించి లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం. మొయినాబాద్ ప్రాంతంలోని ఓ ఫార్మ్ హౌజ్‌తో పాటు మరో రెండు ప్రాంతాల్లో కూడా అత్యాచారం జరిగినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలుస్తోంది.పోలీసులు భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 74, 75తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11 R/W 12 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.కేసు తీవ్రత దృష్ట్యా పోలీసులు పలు కోణాల్లో ఆధారాలు సేకరిస్తున్నట్లు సమాచారం.మా కుమార్తె రెండు సార్లు ఆత్మహత్యాయత్నం చేసిందని బాలిక తల్లిదండ్రులు చేసిన ఆరోపణలు ఇప్పుడు మరింత కలకలం రేపుతున్నాయి.బండి సాయి భగీరథ్ ప్రవర్తన కారణంగా తమ కుమార్తె రెండు సార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని వారు ఆరోపిస్తున్నారు.మానసిక ఒత్తిడి, వేధింపుల కారణంగానే తమ కూతురు తీవ్ర ఆవేదనకు గురైందని చెబుతున్నారు. అంతేకాకుండా ఇప్పుడు కేసు నుంచి బయటపడేందుకే తమ కుమార్తెపైనే తప్పుడు కేసులు మోపే ప్రయత్నం చేస్తున్నారని బాలిక కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.బాధితురాలినే నిందితురాలిగా చూపించే ప్రయత్నం జరుగుతోంది అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇక భగీరథ్ వర్గం మాత్రం పూర్తి భిన్నమైన వాదనను ముందుకు తీసుకొస్తోంది.స్నేహం పేరుతో దగ్గరై తర్వాత పెళ్లి పేరుతో బ్లాక్‌మెయిల్ చేస్తూ రూ.5 కోట్లు డిమాండ్ చేశారని ఆరోపిస్తోంది. డబ్బు ఇవ్వకపోతే తప్పుడు కేసులు పెడతామని బెదిరించారని,ఇప్పటికే ఒత్తిడితో రూ.50 వేల రూపాయలు కూడా ఇచ్చామని చెబుతోంది. అయితే ఈ వాదనలపైనా ఇప్పుడు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏ తప్పూ చేయనప్పుడు రూ.50 వేలు ఎందుకు ఇచ్చారు..? అన్న ప్రశ్న సోషల్ మీడియా,రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.భగీరథ్ వర్గం చెబుతున్న 'హనీ ట్రాప్' కథనంలో పలు సందేహాలు ఉన్నాయంటూ విమర్శలు వినిపిస్తున్నాయి.ఒకవైపు భగీరథ్ ఫిర్యాదు ఆధారంగా కరీంనగర్‌లో బ్లాక్‌మెయిలింగ్ కేసు,మరోవైపు హైదరాబాద్ పరిధిలో పోక్సో కేసు నమోదు కావడంతో ఈ వ్యవహారం మరింత క్లిష్టంగా మారింది.రెండు వర్గాలు పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకుంటుండటంతో అసలు నిజం ఏంటన్న దానిపై ఆసక్తి పెరుగుతోంది. పోలీసులు ఇప్పుడు కాల్ డేటా,చాట్ రికార్డులు,ఆర్థిక లావాదేవీలు, ప్రయాణ వివరాలు,సీసీ ఫుటేజీలు తదితర అంశాలపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది.బాధితురాలి స్టేట్‌మెంట్, వైద్య పరీక్షల నివేదికలు కూడా కేసులో కీలకంగా మారనున్నాయి. కేంద్ర మంత్రికి సంబంధించిన కుటుంబం పేరు ఈ కేసులో రావడంతో రాజకీయంగానూ ఇది సెన్సిటివ్ అంశంగా మారింది.సోషల్ మీడియాలో ఇప్పటికే రెండు వర్గాల మధ్య వాదోపవాదాలు తీవ్రంగా సాగుతున్నాయి.ప్రతిపక్షాలు కూడా ఈ వ్యవహారంపై స్పందించే అవకాశాలు కనిపిస్తున్నాయి. బ్లాక్‌మెయిలింగ్ ఆరోపణలా..? లేక పోక్సో కేసులో ఉన్న ఆరోపణలే నిజమా..? అన్నది ఇప్పుడు పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది.



## ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

బోయినపల్లి ఏప్రిల్ 9 (వాయిస్ టుడే ప్రతినిధి): బోయినపల్లి మండల కేంద్రంలో సర్పంచ్ నల్లమోహన్ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను శనివారం పంపిణీ చేశారు. ఎండ తీవ్రత ఎక్కువ ఉండడం తో ఉపాధి కూలీలకు ఉపసమనం కలిగించేందుకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అనిల్ ,నాయకులు మెరుపుల జలంధర్,మెరుపుల గంగాధర్,వార్డు సభ్యులు బొజ్జ నరేష్,తదితరులు ఉన్నారు.



## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్

బోయినపల్లి ఏప్రిల్ 9 (వాయిస్ టుడే ప్రతినిధి): విలాసాగర్ గ్రామానికి చెందిన సాగరం గౌరయ్య కూతురి వివాహ కార్యక్రమానికి విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య గారు,ఉపసర్పంచ్ పొత్తూరి శైలజ రాజు గార్ల ఆధ్వర్యంలో ?10,000 నగదు ఆర్థిక సాయం తో పాటు 25 కిలోల బియ్యాన్ని,పట్టువస్త్రాలు అందజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలోని పేద కుటుంబాలకు అవసరమైన సమయంలో అండగా నిలబడటం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు,గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ఏనుగుల ప్రశాంత్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ కళ్ళేపల్లి సతీష్ మరియు పలువురు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడే గొంతుకలను అణిచివేయడం ప్రజాస్వామ్య విరుద్ధం

**ఏనుగు మనోహర్ రెడ్డి**

**స్తంభంపల్లిలో అక్కనపల్లి కరుణాకర్ ను BRS నేతలతో పరామర్శ**



బోయినపల్లి ఏప్రిల్ 9 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ప్రశ్నించే గొంతుకలను అక్రమ అరెస్టులతో అణిచివేయడం ప్రజాస్వామ్యానికే విరుద్ధమని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్ పల్లి మండలం స్తంభంపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అక్కనపల్లి కరుణాకర్ ను ఆయన పరామర్శించారు. ఇటీవల జైలుకు వెళ్లి వచ్చిన నేపథ్యంలో కరుణాకర్ కు ఆయన సంఘీభావం ప్రకటించారు. ?ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా సమస్యలపై పోరాటం చేసే ఉద్యమకారులను గౌరవించినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అనిపించుకుంటుందని పేర్కొన్నారు. అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని, ఉద్యమకారులకు ఎప్పుడూ ప్రజల ఆశీస్సులు ఉంటాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి పోకడలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ కోర్ట్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుడిసె సదానందం, బోయిన్ పల్లి మాజీ మండల అధ్యక్షులు మేడుదల మల్లేశం, ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, స్తంభంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కస్తూరి బాపురెడ్డి, బీఆర్ఎస్ నాయకులు అల్లూరి రవీందర్ రెడ్డి, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.

# చలో పరేడ్ గ్రౌండ్.. ప్రధాని మోదీ సభను సక్సెస్ చేయాలి



**వాహనల పోస్టర్ ఆవిష్కరించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

కరీంనగర్, మే 09(వాయిస్ టుడే): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 10 వ తేదీ ఆదివారం రోజున హైదరాబాద్ రానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభకు బిజెపి శ్రేణులు భారీ ఎత్తున తరలివచ్చి,సభను సక్సెస్ చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.కరీంనగర్ లోని టవర్ సర్కిల్లో ప్రధాని మోడీ సభకు తరలి వెళ్లే వాహనాలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,మేయర్ కోలగని శ్రీనివాస్, కార్పొరేటర్లు,బిజెపి నాయకులు కార్య కర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మూడోసారి కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోదీ తొలిసారి హైదరాబాద్ వస్తున్నారని, ఈ నేపథ్యంలో లక్షలాది మందితో ఈనెల 10 ఆదివారం రోజున సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాదులోని పరేడ్ గ్రౌండ్లో నిర్వహించే సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ప్రధాని మోదీ సభను సక్సెస్ చేయాల్సిన బాధ్యత నాయకులు కార్యకర్తలందరిపై ఉందన్నారు.ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని కోరారు.ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలనే ఆలోచనతో జిల్లా పార్టీ ఉందని,ఆ దిశలోనే అన్ని మండలాల నుండి అధిక సంఖ్యలో జన సమీకరణ చేయాలని సూచించారు. సభకు స్వచ్ఛందంగా తరలివచ్చే వారి కోసం రవాణా,కనీస సౌకర్యాలను ఏర్పాటు చేశామని,వాటిని వినియోగించు కోవాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆపరేషన్ సింధూర్ తరువాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్నారనీ,3వ సారి ప్రధాని పగ్గాలు చేపట్టిన తరువాత హైదరాబాద్ తొలిసారి రాబోతున్న నేపథ్యంలో బీజేపీ నాయకులంతా తమ అనుచరులు, టీంతో తప్పనిసరిగా పరేడ్ మైదానానికి తరలి రావాలని కోరారు.ప్రతి ఒక్కరూ మోదీ సభకు ఆహ్వానిస్తూ మీడియా, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు.ప్రధాని మోడీ సభ సక్సెస్ తో తెలంగాణలో రాజకీయ ముఖచిత్రం మారిపోతుందని, రాష్ట్రవ్యాప్తంగా బిజెపి గాలి వీచే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర మేయర్ కోలగాని శ్రీనివాస్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళరమేష్, ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి మాడవెంకటరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్,కార్పొరేటర్లు వంగల పవన్ కుమార్,కెఏపీపీ చంద్ర,తోట అనిల్, కన్న కృష్ణ,సర్దార్ బల్బీర్ సింగ్,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, దండు కొమురయ్య, మండల/జోన్ అధ్యక్షులు తణుకు సాయి కృష్ణ, భూమల అనిల్ కుమార్, ముత్తునూటి హరీష్,కుంట తిరుపతి, కొండల్ రెడ్డి ,దొంతుల రమేష్,ర్యాకం శ్రీనివాస్,బీజేపీ ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు అడిచెర్ల,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్,దూలం అనిల్, కలికోట మోహన్,కచ్చకాయల రాజు సతీష్ ,శశి,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి దరఖాస్తు మూడు నెలల లోపు పరిష్కారం అయ్యేలా చూడాలి: మంత్రి పొంగులేటి

ఖమ్మం , మే 09( వాయిస్ టుడే): ప్రజా దర్బార్ కార్యక్రమంలో నమోదయ్యే ప్రతి దరఖాస్తు మూడు నెలల లోపు పరిష్కారం అయ్యేలా కార్యాచరణ సిద్ధం చేశామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం తిరుమలాయపాలెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే ప్రజల వద్దకు అధికారులను పంపించి ప్రజా సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం పేరుతో ముఖ్య శాఖల ద్వారా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రజాదర్బార్ లో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.



పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా విభజించి, ప్రతి క్లస్టర్ పరిధిలో 10 నుంచి 15 గ్రామాలను చేర్చి ప్రజా సమస్యలపై దరఖాస్తులను స్వయంగాస్వీకరిస్తున్నామని తెలిపారు. అక్కడికక్కడే పరిష్కరించగల దరఖాస్తులను స్పాట్‌లోనే పరిష్కరిస్తూ, మరికొన్ని దరఖాస్తులను వారం రోజుల్లో, ఇంకొన్నింటిని నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. ప్రతి దరఖాస్తు మూడు నెలల్లోపు పరిష్కారమయ్యేలా కార్యాచరణ సిద్ధం చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటి వరకు నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమాలలో 14,700 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో అధికంగా ఇందిరమ్మ ఇండ్లు, భూ సమస్యలు, ఫించన్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యానికి సంబంధించిన దరఖాస్తులే ఉన్నాయని తెలిపారు. గత పదేళ్ల పాలనలో పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచే ఇండ్లు ఇవ్వాలనే ఆలోచన కూడా గత ప్రభుత్వం చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు, ఇండ్ల నిర్మాణ పురోగతి ఆధారంగా ప్రతి సోమవారం లబ్ధిదారుల మహిళల బ్యాంకు ఖాతాల్లో ఎటువంటి పైరవీలు లేకుండా నేరుగా నిధులు జమ అయ్యేలా పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు.

సొంతింటి కల నెరవేరుతుందనే నమ్మకం ప్రజల్లో పెరిగిందని, అందువల్ల ఇందిరమ్మ ఇండ్ల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయని పేర్కొన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కార్యక్రమం మే నెలాఖరు నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

ధరణి వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఒకే సర్వే నంబర్‌లో కొంత భూమిని వివిధ ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేసినా, మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చడం వంటి అనేక సమస్యలు తలెత్తాయని అన్నారు. ఈ సమస్యల పరిష్కారానికే భూ భారతినీ తీసుకొచ్చామని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను పేదలకు భరోసా కలిగేలా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

పేద ప్రజలకు అండగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పేద కుటుంబా లకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, అర్హులైన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డుల పంపిణీ, గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జీల పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేసినట్లు పేర్కొన్నారు.

రైతును రాజుగా నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం 25 లక్షల మంది రైతులకు 2 లక్షల లోపు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. గత పాలకులు వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని రైతులను భయపెట్టారని, కానీ తమ ప్రభుత్వం రైతులు పండించిన పూర్తి ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయడంతో పాటు సన్న వడ్లకు క్వింటాల్‌కు అదనంగా 500 రూపాయలు బోనస్ అందిస్తున్నామని అన్నారు. రైతు భరోసా క్రింద ఎకరానికి 12 వేలు పంట సహాయం అందిస్తున్నామని, వ్యవసాయ పనిముట్లను సబ్సిడీపై రైతులకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న వరి, మొక్కజొన్న పంటలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి భరోసా కల్పించారు.

గతంలో పంట కొనుగోళ్లు చేయని ప్రతిపక్ష నాయకులు నేడు కొనుగోలు కేంద్రాలకు వెళ్లి ప్రసంగాలు చేయడం విడ్డూరంగా ఉందని మంత్రి ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేసింది గత ప్రభుత్వమనే విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు.లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూలి మంత్రి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అధికారులను ప్రజల మధ్యకు తీసుకువచ్చి సమస్యలను నేరుగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి సమస్యల పరిష్కారంపై నివేదికలు కూడా సమర్పిస్తున్నామని చెప్పారు.

లబ్ధిదారులు సుకన్య, ప్రియాంక లు మాట్లాడుతూలి తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లుల చెల్లింపులు పూర్తవుతున్నాయని, ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు కాలేదని, కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ మల్లిక మహిళా సంఘానికి 63 వేల వడ్డీ సొమ్ము జమ చేసినట్లు తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు ఎంతో ఉపయోగపడుతున్నా యనీ ప్రియాంక తెలిపారు.

ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ హరినాథ్ బాబు, ఆత్మ కమిటీ ఛైర్మన్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, ఇవిధ గ్రామల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ముక్త్ భారత్ బీజేపీ లక్ష్యం

**బీజేపీ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**సీనియర్ నాయకులు రావుల రాంనాథ్**



నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే09: తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీనియర్ నాయకులు రావుల రాంనాథ్ అన్నారు. ఈ భారీ బహిరంగ సభకు ప్రధాని నరేంద్ర మోదీ విచ్చేస్తున్న సందర్భంగా నిర్మల్ జిల్లా నుండి బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరవుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా ప్రధాని మోదీ సమరశంఖం పూరిస్తారని, తెలంగాణలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. తెలంగాణకు మోదీ వస్తున్నాడుబిభరోసా ఇస్తున్నాడు అనే నినాదంతో చేపడుతున్న ఈ భారీ బహిరంగ ను విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల బీజేపీ, పట్టణ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఖానాపూర్ ఎమ్మెల్యే

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 09: పలు వివాహ శుభకార్యాలకు హాజరైన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ,గుడిహత్నూర్ మండలం ధమన్ గూడా లో ఉపాధ్యాయురాలు భాగ్యశ్రీ నగేష్ గార్ల వివాహం జరగగా ఎమ్మెల్యే నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.మరియు ఇటీవలే ఉట్నూర్ జేసిఎన్ ఫంక్షన్ హాల్లో నాగోరావ్ కూతురు వివాహం జరగగా నూతన దంపతులను ఎమ్మెల్యే ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు.నూతన వధూవరులు ఎమ్మెల్యే ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ , కాంగ్రెస్ నాయకులు గజానంద్ కాంగ్రెస్ నాయకులు కుటుంసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జనగణన ప్రతి పౌరుడి బాధ్యత

### అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి

ఖమ్మం, మే 09 ( వాయిస్ టుడే): జనగణన ప్రతి పౌరుడి బాధ్యత అని, సమగ్ర సమాచారం దేశాభివృద్ధికి పునాది అని జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జనగణనపై జిల్లా ప్రజలకు అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నుండి జడ్పీ సెంటర్ వరకు నిర్వహించిన జనగణన అవగాహన వాక్ ర్యాలీని జిల్లా అదనపు కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి, క్రీడాకారులు, ప్రజలు, వాకర్స్ తో కలిసి ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి.. జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన విధానం మే 10 వరకు జరుగుతుందని, ఈ స్వీయ గణనలో స్వచ్ఛందంగా నమోదు చేసుకోసుకొని, ఈ స్వీయ నమోదు శాతాన్ని మరింతగా పెంచాలని, అందరూ ఈ స్వీయ గణనలో నమోదు చేసుకోవాలని కోరారు.

మే 11వ తేదీ నుంచి ఇంటింటి గణన ప్రక్రియ ప్రారంభం




అవుతుందని, ఇందులో మొత్తం 34 ప్రశ్నలు ఉంటాయని, ఈ వివరాలు అంతా కూడా గోప్యంగా ఉంటుందని, అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని, ప్రజలు ఎటువంటి భయం పడాల్సిన అవసరం లేదని, దీనికి సంబంధించిన సహాయ కేంద్రం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా జనగణనపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు నిర్వహించిన అవగాహన వాక్‌లో అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.జిల్లాలోని ప్రతి కుటుంబం సరైన వివరాలు అందించి జనగణన విజయవంతానికి సహకరించాలని కోరారు. జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి దోహదపడుతుందని తెలిపారు. దేశ అభివృద్ధికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని, "మన సమాచారం -- మన భవిష్యత్తు" అనే భావనతో ప్రతి ఒక్కరూ జనగణన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీవో శ్రీనివాస్, డీఎస్డీవో సునీల్ రెడ్డి, ఎస్ఓ శ్రీధర్, డిప్యూటీ మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఇతర వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, క్రీడాకారులు, యువత, విద్యార్థులు, నగర ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాతపై ప్రకృతి కన్నెర్ర

**అకాల వర్షాలతో చేతికందిన పంట నీటి పాలు**

**కొనుగోళ్లపై అధికారుల అలసత్వం, రైస్ మిల్లర్ల మాయాజాలం**

**కనికరించని అధికారులు, నాయకులు**

కరీంనగర్ రూరల్ మే 09(వాయిస్ టుడే):ఆరుకాలం కష్టపడి రైతులు పంటలు పండిస్తే అధికారుల అలసత్వం,నాయకుల నిర్లక్ష్యంతో రైస్ మిల్లర్ల మాయాజాలంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు,రాజకీయ నాయకులు ఆర్భాటంగా ఐకెపి కేంద్రాల్లో కొనుగోళ్లు ప్రారంభించి చేతులు దులుపుకుంటే,రైస్ మిల్లర్ల మాయాజాలంతో వారిధాన్యం కాంట చేయకుండా నాన్చడంతో రైతులు దిగాలు చెందుతున్నారు.రైస్ మిల్లర్ల తో పాటు,ప్రకృతి కన్నెర్ర చేయడంతో అకాల వర్షాలతో పండించిన పంట చేతికందకుండా పోతుందని దిగాలు చెందుతున్నారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరకు రైస్ మిల్లర్లు ససేమిరా అంటూ తూకంలో 3 కిలోల వడ్లను అదికంగా తీసుకుంటూ ఏ గ్రేడ్ వడ్లను,బి గ్రేడ్ గా మార్చి తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ రైతులను నిండా ముంచుతున్న అధికారులు గానీ,ప్రజాప్రతినిధులు గానీ స్పందించడం లేదని రైతులు వాపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులకు అండగా కొనుగోళ్లు జరిపేలా చూడాలని కోరుతున్నారు.

## స్టేట్ టాపర్‌ని అభినందించిన త్రివేణి డైరెక్టర్



ఖమ్మం, మే 9(వాయిస్ టుడే): ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో రాష్ట్రస్థాయిలో 595 మార్కులతో , మూడవ స్థానం లో నిలచిన ఎల్ నేహా ను త్రివేణి విద్యాసంస్థల అధిపతి డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మా త్రివేణి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని, మా విద్యార్థులు చదువు లోనే కాక సమాజంలో ఎలా బతకాలో,సమాజాన్ని ఎలా ప్రేమించాలి అని కూడా మా త్రివేణి నేర్పిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 595 మార్కులు సాధించిన ఎల్ నేహా మాట్లాడుతూ నా విజయానికి మా పాఠశాల విద్యా ప్రణాళిక, స్టడీ అవర్స్ స్లాట్ ఎగ్జామ్స్ , ఉపాధ్యాయుల కృషి మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహం , మా పాఠశాలలో ఏర్పాటుచేసిన మోటివేషన్ క్లాసెస్ నా ఈ ర్యాంకు రావడానికి ఎంతగానో దోహదపడ్డాయి. ఇలాంటి పాఠశాలను స్థాపించి నాలాంటి ఎందరో విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతున్న డైరెక్టర్ గారికి ,యాజమాన్యానికి మరియు త్రివేణి పాఠశాలలోని ఉపాధ్యాయ బృందానికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలియజేసింది. ఈ కార్యక్రమంలో సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, చీకటి అప్పారావు ,పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థిని అభినందించారు



## మున్నేరులో ఈతకు వచ్చే మహిళలకు ప్రత్యేకంగా గది



ఖమ్మం, మే 9 (వాయిస్ టుడే ): ఖమ్మం మున్నేరు స్విమ్మింగ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం మున్నేరు ఒడ్డున గురుదక్షిణ ఫౌండేషన్ సమీపంలో మున్నేరులో ఈతకు వచ్చే మహిళలకు ప్రత్యేకంగా డ్రెస్ చేంజ్ చేసుకోవడానికి ఏర్పాటుచేసిన గదిని ఏదులాపురం మున్సిపల్ ఛైర్పర్సన్ శ్రీమతి పోకబత్తిని అనిత రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం లో మున్నేరు ఒడ్డున ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ఈత కొట్టడానికి, నేర్చుకోవడానికి వచ్చే మహిళల కొరకు ప్రత్యేకంగా బట్టలు మార్చుకోవడానికి గది ఏర్పాటు అభినందనీయమని మున్నేరు స్విమ్మింగ్ అసోసియేషన్ చేపట్టిన ఈ కార్యక్రమం ఎందరికో ఆదర్శప్రాయంగా నిలవనున్నదని కొనియాడారు.ప్రభుత్వం నుండి,ఏదులాపురం మున్సిపాలిటీ నుండి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానని అనిత మున్నేరు స్విమ్మింగ్ అసోసియేషన్ వారికి హామీనిచ్చారు.అసోసియేషన్ అధ్యక్షులు కోదాటి గిరి మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం సాయంత్రం సుమారు నాలుగు వందల మంది పురుషులు, మహిళలు ఈత కొట్టడానికి, నేర్చుకోవడానికి ఈ ప్రాంతానికి వస్తారని గురుదక్షిణ గేట్ నుండి మున్నేరు ఒడ్డు వరకు సరైన రోడ్డు సౌకర్యం కల్పించి వీధి దీపాలు ఏర్పాటు చేయించాలని మున్సిపల్ ఛైర్పర్సన్ అనిత కు విజ్ఞప్తి చేసారు. ఏ వయస్సు వారికైనా తమ అసోసియేషన్ తరపున ఉచితంగా ఈత నేర్పిస్తామని,ఈ అవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని కోరారు.త్వరలో తమ అసోసియేషన్ తరపున మంత్రి వర్యులు పొంగులేటి, తుమ్మలను కలిసి రిటైనింగ్ వాల్ పూర్తి అయ్యే సందర్భంలో వాల్ కు ఇరువైపులా మెట్లు నిర్మించాలని,ఈ ప్రాంతాన్ని శాశ్వత స్విమ్మింగ్ హబ్ గా మార్చాలని, ఓపెన్ జిమ్,థీమ్ పార్క్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయనున్నట్లు మున్సిపల్ ఛైర్పర్సన్,కౌన్సిలర్లు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఒకటో వార్డు కౌన్సిలర్ చింతమళ్ళ రవీందర్, మూడో వార్డు కౌన్సిలర్ కొమరగిరి సత్యావతి, రెండో వార్డు, మూడో వార్డు నాయకులు ఏనుగు మహేష్,కొమరగి సుమన్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సిరిపురపు బుజ్జి, వర్కింగ్ ప్రెసిడెంట్ కొనకంచి వీరభద్రం, బాధ్యులు బొక్కా రాంరెడ్డి, కొల్లు మాధవరావు,ఏపూరి దామోదర్, తూము శ్రీనివాస్ రావు, షేక్ జానీమియా, మాజీ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు,ఆవుల కృష్ణమోహన్, యడ్లపల్లి రమేష్, సీతారాములు, జానీ,సక్రూ నాయక్, ఏలూరి కోటేశ్వరరావు,రాగం కొండల్ రావు,కృష్ణార్జున్ రావు, దయాకర్ రెడ్డి, గణేష్,నీలిమా,ప్రియా, విజయలక్ష్మి,రచన తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ ప్రజలు
హైదరాబాద్
ఆదివారం 10 మే 2026

# ఖమ్మం జిల్లా యాదవుల అసంతృప్తి

ఖమ్మం, మే 9( వాయిస్ టుడే ): కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడిన ఖమ్మం జిల్లా యాదవులకు నామినేటెడ్ పదవుల విషయంలో తీవ్ర అన్యాయం జరిగిందని, ఈ విషయంపై ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని, అవసరమైతే ఆందోళన కార్యక్రమం చేపట్టి, యాదవుల సత్తా ఏమిటో చూపిస్తామని, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా, రాష్ట్ర నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నామినేటెడ్ పదవులు నియామకం జరిగిన తర్వాత బీసీ వర్గాలలో ముఖ్యంగా యాదవులలో తీవ్ర అసంతృప్తి గా ఉన్నది.



శనివారం నాడు ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యాలయం లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, రాష్ట్ర ఉద్యోగుల విభాగం సంఘం నాయకులు దుబాకుల శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బిసి కులాలలో అత్యధిక జనాభా కలిగిన యాదవులకు రాజకీయ పదవుల విషయంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో అన్యాయం జరిగిందని, గత ప్రభుత్వం హయాంలో కనీసం ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక రాజ్యసభ ఎంపీ, రెండు ఎమ్మెల్సీలు ఒక మంత్రి పదవి, కార్పొరేషన్ చైర్మన్లు డిసిసిబి చైర్మన్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ వెన్నంటి ఉండి పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేసిన యాదవులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించడం జరిగిందని, ఇప్పటివరకు యాదవులకు ఖమ్మం జిల్లా నుండి రాష్ట్రస్థాయి నామినేట్ పదవిని ఇవ్వలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వమైనా కేటాయిస్తారని ఆశించామని, కానీ అంతా ఒకే తాను కు చెందిన ముక్కలనిఅర్థమైందని ,ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వ్యక్తి, 30 సంవత్సరములకు పైగా రాజకీయాల్లో ఉండి, యాదవులకొరకు , గొర్రెల సంఘాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ 2023 లో జరిగిన ఎన్నికల లో జిల్లా మొత్తం పర్యటించి యాదవుల ప్రజా సమావేశాలు నిర్వహించి, యాదవులను కాంగ్రెస్ పార్టీ వైపు మళ్ళించటానికి ఎంతో ప్రయత్నం చేశారని, ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులకు 57 రోజులు జైలు జీవితం కూడా గడిపారని,ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ పరంగా ఎంతో నష్ట పోవడం జరిగిందని ఈ విషయం జిల్లాలో గెలిచిన ఎమ్మెల్యేలకు మంత్రులకు తెలుసని, పేర్కొన్నారు. మా యాదవులకు ఇలాంటి అన్యాయం జరిగితే సహించబోమని, కేవలం రాజకీయ స్వార్థం కోసం, ఓట్ల కోసం మల్లి బాబు యాదవ్ ను, యాదవ సంఘం నాయకులను ఉపయోగించుకున్నారని, ఈ విషయమై ముగ్గురు మంత్రులను కలిసి విన్నవిస్తామని, అవసరమైతే జిల్లాలోని యాదవులంతా ఏకమయ్యి ఆందోళన కార్యక్రమం కూడా చేపడతామని హెచ్చరించారు. వీళ్లు గొర్రెలు కాచుకునే వాళ్లు కదా, అని చులకనగా చూడవద్దని , సాధ్యమైనంత త్వరలో ఈ సమస్య ను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షురాలు కనక బండి విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు మొరిమేకల కోటయ్య, సత్తి వెంకన్న తెల్లబోయిన రమణ తోడేటి లింగరాజు, పొదిల భూపతి వాకదానివల రాజు రాగం బాబురావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మిని ఐ టి డి ఎ కేంద్రం ఏర్పాటు చేయాలి

**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కై ఫారెస్ట్ ఇబ్బందులు తొలగించాలి**

**యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి: పూసం సచిన్**

**తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టి ఎ జి స్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 09బీ నిర్మల్ కేంద్రం గా మిని ఐ టి డి ఎ కేంద్రం ఏర్పాటు చేయాలనీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మానం కై ఫారెస్ట్ ఇబ్బందులు తొలగించాలని, గిరిజన యువత కు ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం (టి ఎ జి స్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి7 పూసం సచిన్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రం లో టి ఏ జి స్ జిల్లా కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో ఆదివాసీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని 75 ఏండ్ల స్వాతంత్ర భారత దేశం లో ఇంకా రోడ్లు, మంచినీరు లేక అవస్థలు ఎదుర్కొంటున్న దుస్థితి ఉన్న పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆదివాసీల సమస్యల సమగ్ర అధ్యాయము, పరిష్కరించేందుకు జిల్లా కేంద్రం లో మిని ఐ టి డి ఏ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లు, రోడ్లు, బోర్లు ఫారెస్ట్ అధికారులు ఆపడం ఆదివాసీల అభివృద్ధిని అడ్డుకోవడమే అని తక్షణమే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని డిమాండ్ చేశారు. గిరిజన యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని జిల్లా కేంద్రం లో రాంజీ గోండ్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో తొడసం శంభు టి ఎ జి స్ జిల్లా కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు దుప్పి పోశెట్టి బొంత సోని, ఆత్రం డేనియల్ పాల్గొన్నారు.



## శివాజీ బీడీ సెంటర్‌లో కార్మికుల సంబరాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే09: బీడీ కార్మికుల వేతనాల పెంపుపై శనివారం ముధోల్ శివాజీ బీడీ కంపెనీలో హర్షం వ్యక్తం చేస్తూ కార్మికులు యూనియన్ నాయకులకు స్విట్లు పంచుకుంటూ సంబరాలు చేసారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం హరిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న లక్షల మంది బీడీలు చుట్టే కార్మికులు, బీడీ ప్యాకర్లు, బట్టీవాలా, చెన్నివాలా, బీడీ చాటర్స్, ట్రై పిల్లర్, క్లర్క్ మొదలగు కేటగిరీలకు చెందిన బీడీ కార్మికుల వేతన ఒప్పందం కోసం బీడీ కార్మిక సంఘాలకు బీడీ యాజమాన్య సంఘంతో జరిగిన చర్చల్లో బీడీ ప్యాకర్లకు నెలకు 4500 రూ, నెలసరి ఉద్యోగులకు 2200 రూ మరియు బీడీలు చుట్టే కార్మికులకు వెయ్యి బీడీలకు 6.00 రూ చొప్పున కూలి రేట్ల పెంపుకు అగ్రిమెంట్ కుదిరింది. ఈ నెల నుండి అమల్లో ఉంటుంది అని ఆమె చెప్పడం జరిగింది.బీడీ కార్మికుల ఐక్యత, పోరాటం వల్లనే కూలీరేట్లు పెరిగాయనీ, బీడీ కార్మికుల కనీస వేతన జి ఓ అమలుకై, కొట్ప చట్టం, లేబర్ కోడ్ల రద్దుకై పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఓ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి జ్యోతి,కార్మికులు రవి, భోజన్న, నవీన్, నర్సప్ప నాగమణి, లక్ష్మన్, గంగాధర్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధిలో మరో ముందడుగు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే 09: సోన్ మండల్ కడ్తాల్ గ్రామంలో శనివారం గ్రామంలో సర్పంచ్ గుర్రం రాము చేతులమీదుగా డబ్బులు బెడ్ రూమ్ నివాసం తో పాటు హనుమాన్ ఆలయంలో కోత చేతిపంపును ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్థానిక ప్రజల అభ్యర్థుల మేరకు ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. వైసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు గ్రామంలో ఇప్పటికే చేతి పంపులను మరమ్మత్తులు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. చేతిపంపు ఏర్పాటు పట్ల కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాము వార్డు సభ్యులు పాల్గొన్నారు

## నిర్మల్‌లో గ్యాస్ సిలిండర్ల కోసం ప్రజల కష్టాలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి వాయిస్ టుడే మే09: నిర్మల్ జిల్లా నిర్మల్ పట్టణంలో వంట గ్యాస్ సిలిండర్ల కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ బుకింగ్ సిలిండర్ల కోసం గంటలు తరబడి లైన్లో నిలబడాలి వస్తుందని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరఫరా తక్కువగా ఉండడం . డిమాండ్ కు తగ్గట్లు స్టాకు లేకపోవడమే దీనికి కారణమని వారు చెబుతున్నారు. మే 9 2026న నిర్మల్ జిల్లాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. అధికారులు వెంటనే స్పందించి తగినన్ని సిలిండర్ల అందుబాటులో ఉంచాలన్న ప్రజలు కోరుచున్నారు.





## భక్తి శ్రద్ధలతో పూసాలలో హనుమాన్ శోభాయాత్ర

**- భారీగా తరలివచ్చిన భక్తజనం**

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా మే-09 వాయిస్ టుడే : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని హనుమాన్ జయంతి సందర్భంగా పూసాల లో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర భక్తి, ఉత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించడం జరిగింది. శంభు లింగేశ్వర స్వామి దేవాలయ, హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు, నిర్వహించిన అనంతరం భారీ శోభాయాత్రను ప్రారంభించారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి ప్రపత్తిని చాటుకున్నారు.శోభాయాత్రలో ఆంజనేయ స్వామి విగ్రహాన్ని అందంగా అలంకరించిన రథంపై ఊరేగింపుగా తీసుకెళ్లారు. డప్పు వాయిద్యాలు, భజనలు, కోలాటాలు, కాషాయ జెండాలతో గ్రామ వీధులన్నీ ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి.జై శ్రీరామ్ జై హనుమాన్" నినాదాలతో పూసాల గ్రామం మార్మోగిపోయింది. వార్డులలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ శోభాయాత్రకు మహిళలు ఆంజనేయ స్వామి టెంకాయలు కొట్టి,హారతులతో స్వాగతం పలికారు. యువకులు భారీ సంఖ్యలో పాల్గొని క్రమశిక్షణతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తులకు నిర్వాహకులు చల్లని నీరు, పానీయాలు, ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, హనుమాన్ జయంతి వేడుకలు యువతలో భక్తి, దేశభక్తి, ధైర్యసాహసాలను పెంపొందిస్తాయని తెలిపారు. ప్రతి సంవత్సరం కంటే ఈసారి మరింత వైభవంగా శోభాయాత్ర నిర్వహించామని హనుమాన్ భక్తులు పేర్కొన్నారు. శాంతియుత వాతావరణంలో ముగిసిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత, మహిళలు, హనుమాన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో అక్రమ పశువుల రవాణాపై పోలీసుల ఉక్కుపాదం




సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా మే-09 వాయిస్ టుడే : సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు ఆధ్వర్యంలో శనివారం తెల్లవారుజామున దుబ్బపల్లి చెక్‌పోస్ట్ వద్ద నిర్వహించిన వాహనాల తనిఖీల్లో అక్రమంగా పశువులను తరలిస్తున్న ఒక కంటైనర్, ఒక వ్యాన్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఈ ఘటనల్లో మొత్తం 33 ఎద్దులు, 9 ఆవులను స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసులు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, కాగజ్‌నగర్ నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న కంటైనర్‌లో 33 ఎద్దులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో కంటైనర్‌ను స్వాధీనం చేసుకుని ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలానికి చెందిన అబ్దుల్ ఖాన్, హైదరాబాద్‌కు చెందిన సయ్యద్ అలీపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా ఉదయం పది గంటల సమయంలో ఛత్తీస్‌గఢ్ నుంచి కర్ణాటకకు వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న 9 ఆవులను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో కర్ణాటకకు చెందిన సయ్యద్ షాబాద్, సయ్యద్ మొయినుద్దీన్‌లపై కేసు నమోదు చేశారు. స్వాధీనం చేసుకున్న ఆవులు, ఎద్దులను సమీప గోశాలలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. పశువులను అక్రమంగా లేదా పరిమితికి మించి తరలించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ రంజిత్ రావు హెచ్చరించారు.

## క్రీడాకారులకు స్పోర్ట్స్ డ్రెస్ అందజేత



మక్తల్ మే 09 (వాయిస్ టుడే ప్రతినిధి): మక్తల్ పట్టణంలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్న ఈనాడు లక్ష్య అథ్లెటిక్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థులకు మాగనూర్ మండలం వాడ్వాట్ గ్రామ సర్పంచ్ రవీందర్ గారు 20వేల రూపాయల స్పోర్ట్స్ డ్రెస్ క్రీడాకారులకు అందజేశారు.. ఈ సందర్భంగా రవీందర్ గారు మాట్లాడుతూ మా గ్రామ యువకుడు జగదీశ్ మక్తల్ పట్టణంలో స్థిరపడి ఎంతోమంది క్రీడాకారులకు ఉచితంగా అథ్లెటిక్స్ విభాగంలో శిక్షణ ఇవ్వడం మాకు మా గ్రామానికి ఎంతో గర్వకారణం. ఇక ముందు కూడా జగదీశ్ కు మా తరపున అన్ని విధాలుగా సహాయసహకారాలు ఉంటాయని తెలియజేస్తున్నాను.. నారాయణపేటలో అథ్లెటిక్స్ సెక్రటరీ రమణ గారు మాట్లాడుతూ అథ్లెటిక్స్ ఆడటం వలన శారీరకంగా, మనషికంగా ఆరోగ్యం గా ఉంటామని, ఉద్యోగం లో 2%రిజర్వేషన్ కూడా ఉందని తెలియజేశారు... ఈ కార్యక్రమం లో వాడ్వాట్ సర్పంచ్ రవీందర్, అథ్లెటిక్స్ సెక్రటరీ రమణ, క్రికెటర్ లక్ష్మి నారాయణ, రేడియట్ ప్రిన్సిపాల్ బాలరాజ్, లక్ష్య స్కూల్ అరుణ్, శుశిమాందీర్ సురేష్, రమేష్ సార్, వాడ్వాట్ సెక్రటరీ రవికుమార్, నాగరాజు, తిరుమలేష్, కోచ్ జగదీశ్,రాజశేఖర్ మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.




## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం

మక్తల్ మే 09 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ పట్టణం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వాసవి వనిత క్లబ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు రాత్రి పల్లకి సేవ అనంతరం పదవ తరగతిలో మక్తల్ పట్టణ మరియు పరిసర గ్రామాలలో అత్యుత్తమ ఫలితాలను అందించిన ఆర్యవైశ్య ఆణిముత్యాలకు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు కల్వల ప్రసన్న కిషోర్ సహకారంతో సన్మానించి సత్కారం చేయడం జరిగింది. ఈ 2026 వ సంవత్సరం 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు అభినందిస్తూ అలాగే విద్యార్థిని, విద్యార్థులు ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థిని విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను కూడా సన్మానించడం జరిగింది. ఆర్యవైశ్య సంఘం పెద్దలు భాస్కర్ సార్ మాట్లాడుతూ..ప్రతి ఏటా వాసవి క్లబ్ వనిత క్లబ్ వారు పిల్లలను ఉత్తేజపరుస్తూ సత్కరించడం వలన పిల్లలకు ఇంకా సాధించాలని తపనతో ముందుకు వెళుతున్నానని ఈ సందర్భంగా పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్తా, నారాయణపేట జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొత్త మీరాబాయి, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొరిశెట్టి భాస్కర్,మహిళా సంఘం అధ్యక్షురాలు బోరిశెట్టి పద్మ, వాసవి క్లబ్ అధ్యక్షులు మేడిశెట్టి హరికృష్ణ, సెక్రెటరీ తిరుపాల్, కోశాధికారి తాలంపల్లి పవన్, వనిత క్లబ్ అధ్యక్షురాలు కల్వల ప్రసన్న, కోశాధికారి తాలంపల్లి కావ్య, మక్తల్ పట్టణ మరియు పరిసర గ్రామాల లో విజయం సాధించిన పదవ తరగతి,ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం, యువజన సంఘము,వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ స్మార్ట్ సిటీ పనులు వేగవంతం చేయాలి: కలెక్టర్ ప్రతీక్ జైన్

ఝురాసంగంమే 09 (వాయిస్ టుడే) : జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ (నిమ్జ్) పరిధిలో అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి, పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరితగతిన సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులు ఆదేశించారు. శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో భూసేకరణ, ఫెన్సింగ్, రోడ్ల నిర్మాణం, విద్యుత్ సరఫరా, నీటి సదుపాయాలు తదితర అంశాల పురోగతిపై వివరంగా చర్చ జరిగింది. భూసేకరణలో ఎదురవుతున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి అని కలెక్టర్ సూచించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో మొత్తం 3,245 ఎకరాల్లో రూ. 2,369 కోట్ల వ్యయంతో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్టు నిర్మాణ పనులకు 2026లో శ్రీకారం చుట్టేందుకు సిద్ధమవుతున్నట్లు అధికారులు వెల్లడించారు. అదే విధంగా, ఈ ప్రాజెక్టును భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ ద్వారా ప్రారంభించనున్నట్లు కూడా సమావేశంలో తెలియజేశారు.



Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**